


ESTD : 1999


# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్
STATE VISION

ఆదివారం 15-6-2025 పేజీలు : 12

జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కర్మన్ ఘాట్ ధాన్యాంజనేయ స్వామి ఆలయం నూతనపాలక మండలి చైర్మన్, సభ్యులు, ఆలయ ఇవో, లావణ్య, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్, ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని ఆశీర్వచనాలు అందించిన ఆలయ అర్చకులు

# కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలి

- కాంగ్రెస్ బలోపేతానికి అహర్నిశలు కృషి చేయాలి
- రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

మంత్రిని కలిసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్



ఇబ్రహీంపట్నం, జూన్ 14 (విజన్ ఆంధ్ర ) : కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. మంచాల మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పేరూరి ప్రసన్న కుమార్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆయన శనివారం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను తమ యొక్క నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాల్లాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు.

7లో...



హైటెక్స్ లో తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డ్ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి..
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి..
తెలంగాణ ఫిలిం సావనీర్ ను ఆవిష్కరించిన మంత్రులు,ఎఫ్డీసీ చైర్మన్ దిల్ రాజు,ఎం.డి హరీష్ పలువురు..

# ధర్మవరం ఇసుక ర్యాంపులో కొండంత అవినీతి

- ధర్మవరం ఇసుక ర్యాంపు అడ్డదారి
- పర్మిషన్ ఒకచోట.. తవ్వకాలు మరోచోట
- అర్ధరాత్రి అక్రమ ఇసుక తవ్వకాలు
- కాంట్రాక్టర్ ఇష్టారాజ్యానికి వదిలేస్తున్న వైనం
- నిబంధనలకు పాతర
- పట్టించుకోని అధికార యంత్రాంగం



వాజేడు,జూన్14(విజన్ ఆంధ్ర): ఇసుక మాఫియా రెచ్చిపోతుంది. అడ్డు అదుపు లేకుండా అక్రమ రవాణాకు పాల్పడుతుంది. నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి వరకు ఇసుక లోడింగ్ నడుపుతూ ఇసుక తరలిస్తున్నారు. ముఖ్యంగా ములుగు జిల్లా, వాజేడు మండలం, ధర్మవరం పట్టా ల్యాండ్ లో ఇసుకాసురుల దందా.. అంతా.. ఇంతా.. కాదు ఇసుక తీయడానికి పర్మిషన్ ఒకచోట.. ఇసుక లోడింగ్ మరోచోట జరుపుతున్నారు.

2లో...

## ఉప ముఖ్య మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ఎస్. సి.సెల్ కన్వీనర్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 14, (విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక విధ్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ను మర్యాద పూర్వకంగా కలిసి ఆయన పుట్టిన రోజు సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ... తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వినర్ , ఆదిలాబాద్ జిల్లా మావల మండలం లోని వాఘాపూర్ కు చెందిన సంపేర్ల అడేల్లు.

## బహుజనులను రేసింగ్ ఇసుక కాంట్రాక్టర్లు మోసం చేస్తే ఊరుకోం

బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు తడికల శివకుమార్

-ఇసుక స్టాక్ పాయింట్ కోసం సాగుభూమి తీసుకొని రాజకీయ పెద్దల పేర్లు చెప్పి బెదిరిస్తున్న వైనం

11లో

## 500 గ్రాములు గంజాయి పట్టివేత..

ఐదుగురు నిందితులు అరెస్టు డిమాండ్..



11లో...

## మృతి చెందిన కుటుంబాలకు నష్టపరిహారంతో పాటు ఇల్లు మంజూరు చేస్తాం

- ఎంపీ గోడం నగేష్

10లో...

## ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

-బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ

11లో...

# ధర్మవరం ఇసుక ర్యాంపులో కొండంత అవినీతి



➔ధర్మవరం ఇసుక ర్యాంపు అడ్డదారి

➔పర్మిషన్ ఒకచోట.. తవ్వకాలు మరోచోట

➔అర్ధరాత్రి అక్రమ ఇసుక తవ్వకాలు

➔కాంట్రాక్టర్ ఇష్టారాజ్యానికి వదిలేస్తున్న వైనం

➔నిబంధనలకు పాతర

➔పట్టించుకోని అధికార యంత్రాంగం

వాజేడు,జూన్14(విజన్ ఆంధ్ర): ఇసుక మాఫియా రెచ్చిపోతుంది. అడ్డు అదుపు లేకుండా అక్రమ రవాణాకు పాల్పడుతుంది. నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి వరకు ఇసుక లోడింగ్ నడుపుతూ ఇసుక తరలిస్తున్నారు. ముఖ్యంగా ములుగు జిల్లా, వాజేడు మండలం, ధర్మవరం పట్టా ల్యాండ్ లో ఇసుకాసురుల దందా.. అంతా.. ఇంతా.. కాదు ఇసుక తీయడానికి పర్మిషన్ ఒకచోట.. ఇసుక లోడింగ్ మరోచోట జరుపుతున్నారు. అసలు కొంతమంది రైతులకు తెలియకుండానే వారి పట్టా ల్యాండ్ లో ఇసుక తీయడానికి అనుమతులు తీసుకున్నారంటే... ఇక్కడ అవినీతి ఏ స్థాయిలో ఉందో ఆలోచించాలి. అనుమతులు తీసుకున్న కొన్ని పట్టా ల్యాండ్ లలో ఇసుకే లేదు. చెట్టు పేరు చెప్పుకొని కాయలు అమ్ముకున్నట్లు అనే సామెత లా ఉంది. ఇక్కడ ఇసుక కాంట్రాక్టర్ల తీరు.. వీరికి రాత్రి లేదు. పగలు లేదు. నిబంధనలు అసలే పట్టవు.. మరి అధికారులు ఏం చేస్తున్నారు..? మామూల మత్తులో మునిగి తేలుతున్నట్టా..? ఇసుక మాఫియా కి గులాం గిరి చేస్తున్నారా..? ధర్మవరం ఇసుక పట్టా ల్యాండ్ తెలంగాణ ప్రభుత్వం ఇక్కడ రైతులు పట్టా పొలంలో ఉన్న ఇసుక తీయడం వలన మళ్లీ రైతులు భూమి సాగు చేసుకోవచ్చని భావించి రైతుల స్వలాభం కోసం ఇసుక ర్యాంపు ఏర్పాటు చేస్తే.. ఇక్కడే రేసింగ్ కాంట్రాక్టర్లు తన చేతివాటం చూపిస్తున్నారు. పర్మిషన్ తీసుకున్న దగ్గర ఇసుక తీయకుండా.. ప్రభుత్వ భూముల్లో ఇసుక తీస్తూ ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారు. అక్రమాలను అడ్డుకోవలసిన టీజీఎండిసి అధికారులు వారికి వెన్ను దన్నుగా నిలుస్తున్నారు.

**-ఇసుక తోడేస్తూ... అపాయంలోకి నెట్టేస్తూ...**

నిబంధనలు పాతరేస్తూ అక్రమార్కులు ఇసుకను తోడుతున్నారు. సుమారు 6మీటర్ల లోతు తీస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ధర్మవరం ఇసుక ర్యాంపులో ఇష్టరాజ్యంగా ఇసుక లోతుగా తవ్వుతున్నా మైనింగ్ అధికారులు గానీ, టిజీఎండిసి అధికారులు గానీ, రెవెన్యూ అధికారులు కానీ పట్టించుకోవట్లేదు. రేసింగ్ కాంట్రాక్టర్లకు ఇసుక ర్యాంపు కు సంబంధించిన అధికారుల ఆశీస్సులు ఉండడమే ఇందుకు కారణం. పర్యావరణ చట్టాల ప్రకారం భూగర్భ, మంచినీటి వనరులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా కేవలం రెండు మీటర్ల లోతున మాత్రమే ఇసుక తవ్వుకోవాలి. ఇక్కడ రేసింగ్ కాంట్రాక్టర్లు నిబంధనలు పాటించట్లేదు. ఈ స్థాయిలో ఇసుకను లోతుగా తవ్వేస్తే భవిష్యత్తులో ఈ ప్రాంతంలోని భూగర్భ జల వనరులు దెబ్బతింటాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు

**-అధికారులకు ఈ అక్రమాలు కనబడడం లేదా..?**

ధర్మవరం ఇసుక పట్టా ల్యాండ్ క్వారీలో నిబంధనలకు విరుద్ధంగా సుమారు ఆరు మీటర్ల లోతు తవ్వుతున్నారు. అర్ధరాత్రి లోడింగ్ ఇసుక అక్రమ రవాణా ఇంత యదేచ్ఛగా జరుగుతున్న అధికారులు కానరాకపోవడం ఆంతర్యం ఏంటో తెలియాలి..? పట్టా ర్యాంపుల్లో రైతుల పట్టా పొలాల్లో ఇసుక మేటలు తొలగించాల్సి ఉండగా కనీసం కొంతమంది రైతులకు తెలియకుండానే వారి పట్టా ల్యాండ్ పై ఇసుక తీయడానికి పర్మిషన్ తీసుకున్న కాంట్రాక్టర్ల తీరు ఆశ్చర్యానికి గురిచేస్తుంది. అదిలా ఉండగా... పర్మిషన్ తీసుకున్న దగ్గర ఇసుక తీయకుండా ప్రభుత్వ భూముల్లో ఇసుక తీస్తూ, ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారు. కాంట్రాక్టర్ల ఇష్టానికి అధికారులు వదిలేసి వేడుక చూస్తున్నారు. ఇసుక ర్యాంపుల్లో అక్రమాలు జరగకుండా కాపలా కాయాల్సిన.. అధికారులు అక్రమార్కులకు కాపలాగా ఉంటున్నారా..? అన్న ప్రశ్నలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అక్రమానికి అడ్డగా మారిన ధర్మారం పట్టా ఇసుక రాంపుల్లో చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

## .. ఎంఈఓ విద్యార్థి సంఘాల వినతి



స్టేషన్ ఘన్ పూర్, జూన్ 13 (విజన్ ఆంధ్ర): సీబీఎస్ఈ పర్మిషన్ లేకున్నా ఉన్నట్లు ప్రచారం చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్వి, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, జెఎస్పి, బీజేవైఎం, ఎస్టీ సెల్ విద్యార్థి సంఘాలు శుక్రవారం ఎంఇఓకి వినతిపత్రం అందించారు. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రవేట్ పాఠశాలలో 25 శాతం సీట్లు బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉచితంగా కేటాయించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 42 ప్రకారం ప్రకారం అర్బన్, రూరల్ ప్రాంతాలలో ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారమే ప్రైవేట్ ఫీజులు తీసుకోవాలనే నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని పాటించకుండా సీబీఎస్ఈ, ఐఐటి, ఎంసెట్ క్లాస్ లు చెప్తామని అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్న సీబీఎస్ఈ పర్మిషన్ లేకున్నా ఉన్నట్టు ప్రచారం చేసి విద్యార్థులను మోసం చేస్తున్న పాఠశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన పాఠశాలలకు ఫైర్ సేఫ్టీ ఇతర ధ్రువీకరణ పత్రాలు లేకుండా రిటైర్డ్ డిఈఓ ఇచ్చిన అనుమతి పత్రాలు పరిశీలించి అనుమతులు పాఠశాల అనుమతి రద్దు చేయాలని కోరారు. అధిక ఫీజులు, డొనేషన్లు వసూలు చేస్తున్న పాఠశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంఈఓ కు వినతి పత్రం ఇచ్చిన వారిలో బిఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్యా యాకన్న రాథోడ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ మహ్మద్ యూనస్, బిజేవైఎం కొలనుపాక శరత్ కుమార్, జనసేన పార్టీ అధ్యక్షుడు మునిగాల పవన్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు నూనావత్ జయపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బాపునగర్ వద్ద బైక్ టివి ఎక్స్ ఎల్''ఢీ''ముగురికి తీవ్రగయాలు....

ఎడపల్లి,జూన్ 14: (విజన్ ఆంధ్ర) ఎడపల్లి మండలం బాపునగర్ గ్రామం వద్ద రెండు ద్విచక్ర వాహనాలు"ఢీ"కొని ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన శనివారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎం.హనుమాండ్లు తన కూతురు మానసతో కలిసి నిజామాబాద్ సారంగాపూర్ హనుమాన్ టెంపుల్ కు దర్శనం కోసం %టూ 16 జ్% 5041 నెంబర్ గల హెూండా షైన్ బైక్ పై వెళుతున్నారు. నిజామాబాద్ మోపాల్ మండలం నర్సింగ్ పల్లి గ్రామానికి చెంది న కిష్టయ్య అనే వ్యక్తి %టూ 17 జు% 4957 నెంబర్ గల టీవీఎస్ ఎక్స్ ఎల్ పై ఎడపల్లి మండలం బాపునగర్ గ్రామం వైపు వస్తున్నాడు. కిష్టయ్య కుదుకలకు చక్కెర వ్యాపారం చేసుకునేందుకు ద్విచక్ర వాహనంపై వస్తూ గ్రామం వైపు రోడ్డు క్రాస్ చేస్తున్న క్రమంలో బోధన్ వైపు నుంచి బైక్ పై వస్తున్న హనుమాండ్లు నేరుగా వెళుతుండగ టీవీఎస్ ఎక్స్ ఎల్ అడ్డం రావడంతో "ఢీ"కొట్టగా ముగ్గురికి తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపా రు.గాయపడ్డ వారిని 108 అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం నిజామాబాద్ జిజిహెచ్ ఆసుపత్రికి తరలించారు. ఎడపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# జాతీయ లోక్ అందాలతో 90 లక్షల పరిహారం చెల్లింపు





శనివారం రోజు నిజామాబాద్ జిల్లా కోర్టు లో జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో రోడ్డు ప్రమాద కేసులో చనిపోయిన బాధిత కుటుంబానికి 90లక్షల రూపాయలు చెల్లించడానికి చోళ మండలం ఇన్సూరెన్స్ కంపెనీ అంగీకరించి జిల్లా జడ్జి జి వి ఎస్ భారత లక్ష్మి నాల్గవ అదనపు జిల్లా జడ్జి హార్ధ చేతుల మీదుగా లోకదాలత్ లో అవార్డ్ కాపీ ని బాధిత కుటుంబానికి అందచేసారు ఇందల్వాయ్ గ్రామానికి చెందిన %జిజుచీజూ% ఉద్యోగి బదావత్ ప్రేమ దాస్ ఫిబ్రవారి 2023 సంవత్సరం లో జరిగిన రోడ్డు ప్రమాద ఘటన మరణించడం తో వారి కుటుంబ సభ్యులకు నష్ట పరిహారం గా చోళ మండలం ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా పొందడం జరిగింది ఈ కార్యక్రమంలో న్యాయ సేవ సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్ భాస్కర్ ఇన్సూరెన్స్ కంపెనీ న్యాయవాది సదానంద్ గౌడ్ న్యాయ సేవ సంస్థ సిబ్బంది న్యాయవాదులు కక్షిదారులు పాల్గొన్నారు

## ఈ నెల 16న సీఎం వీడియో కాన్ఫరెన్స్ పరికరాల ప్రారంభోత్సవం

## ప్రజాప్రతినిధులు,రైతులు,పెద్ద సంఖ్యలో రైతువేదికలకు హాజరుకావాలి...

## మండల వ్యవసాయ అధికారి సిద్దిరామేశ్వర్ కోరారు

ఎడపల్లి, జూన్ 14: (విజన్ ఆంధ్ర) : ఈ నెల 16 సాయంత్రం 3 గంటలకు రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్రంలో మరియు జిల్లాలో గల 46 రైతువేదికలలో వీడియో కాన్ఫరెన్స్ పరికరాలను ప్రారంభిస్తారని ఎడపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్దిరామేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగాశనివారం అయన ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు.నిజామా బాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు సోమవారం ఎడపల్లి,జాన్కంపేట్ రైతు వేదికలలో సీఎం వీడి యో కాన్ఫరెన్స్ ఉన్నందున ప్రజా ప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని సిద్దిరామే శ్వర్ కోరారు. అల్పాహారం కూడా ఉంటుంది అని, అట్లాగే రైతు సోదరులు పట్టా పాస్ బుక్,ఆధార్ కార్డు తీసుకువచ్చి ఫార్మర్ రిజిస్ట్రేషన్ కూడా చేసుకోగలరని,కొత్తగా వచ్చిన పట్ట పాస్ బుక్ లకు రైతు భరోసా అప్లికేషన్లు కూడా ఇవ్వాలని ఏవో.సిద్దిరామేశ్వర్ సూచించారు.



# సెంట్రల్ డీఎస్పీగా మేకలతండా యువకుడు

## యుపీఎస్సీ సీఏపీఎఫ్ ఎగ్జామ్ లో 256 ర్యాంక్ సాధించిన వరప్రసాద్



కారేపల్లి, జూన్ 14(విజన్ ఆంధ్ర) : మండలంలోని మేకల తండాకు చెందిన కాంగ్రెస్ నేత భానోత్ రామమ్మూర్తి కుమారుడు బానోతు లక్ష్మీ వరప్రసాద్ సెంట్రల్ డీఎస్పీ పోస్ట్ కు ఎంపికయ్యారు. యూపీఎస్సీ నిర్వహించిన సీఏపీఎఫ్ ఎగ్జామ్ లో 256 వ ర్యాంక్ సాధించి సీఐఎస్ఎఫ్ సెంట్రల్ డీఎస్పీగా సెలెక్ట్ అయ్యారు. కారేపల్లి హోలీఫెయిత్ స్కూల్లో ప్రాథమిక విద్యను అభ్యసించి యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీలో డిగ్రీ పూర్తి చేసి, సోషియాలజీలో పీజీ చేసిన లక్ష్మీ వరప్రసాద్ యుపి ఎస్సి నిర్వహించిన సీఏపీఎఫ్ ఎగ్జామ్ లో ప్రతిభ కనబరచడం హర్ష నీయమని కొనియాడుతూ కారేపల్లి మండల వాసులు లక్ష్మీ వరప్రసాద్ కు అభినందనలు తెలిపారు. ఇద్దరు కూతుళ్లను ఎంబిబిఎస్ చదివించి, కుమారుడిని కూడా ఉన్నత చదువులు చదివించి సెంట్రల్ డిఎస్పీగా ఎంపికయ్యేందుకు ప్రోత్సహించిన తల్లిదండ్రులు బానోతు విజయ-రామ్మూర్తి నాయక్ లకు మేకల తండా వాసులు అభినందనలు తెలిపారు.

## అయిజ లో జూన్ 16 సోమవారం భూభారతి రెవెన్యూ సదస్సు

### తహశీల్దార్ ఎన్. జ్యోతి



అలంపూర్ జూన్ 14(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్లోని రైతు వేదికలో ఈనెల 16న భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ జ్యోతి శనివారం తెలిపారు. ప్రభుత్వం భూ సంబంధ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం తీసుకు వచ్చిందన్నారు. మండల కేంద్రం రైతులు భూ సమస్యలు ఉంటే దరఖాస్తు చేసుకొని పరిష్కరించుకోవాలన్నారు. ఉదయం 9:00 నుంచి సాయంత్రం 4:00 వరకు సదస్సు ఉంటుందన్నారు. ఈనెల 16తో రెవెన్యూ సదస్సులు ముగుస్తాయన్నారు.

## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

### -మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

### - వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతి రావు

వెంకటాపురం (నూగూరు) జూన్ 14 (విజన్ ఆంధ్ర) : ములుగు జిల్లా, వెంకటాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలు నేటి నుంచి ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించవలెను అని, లేనిచో అట్టి వాహనాలను సీజ్ చేసి ఫైన్ విధించబడును అని, అదేవిధంగా వాహనదారులు సంబంధిత



ధ్రువపత్రాలు డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ వంటి పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ మరియు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు శనివారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

# తెలంగాణలో ఒక్కసారి బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ ఖతమవుతుంది

## రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్

గద్వాల జూన్ 14(విజన్ ఆంధ్ర) గద్వాల పట్టణంలోని డికె. బంగ్లా లో 11 సంవత్సరాల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఏర్పాటు చేసిన మేధావుల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ హాజరై మాట్లాడుతూ తెలంగాణలో ఒక్కసారి బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ ఖతమవుతుందని అన్నారు. బిజెపి పార్టీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రం దివాలా తీయలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న హిమాచల్ ప్రదేశ్ లో అప్పులతో దివాలా తీసింది అని అన్నారు. పక్క రాష్ట్రం కర్ణాటకలో ఇచ్చిన హామీలు అమలు చేయలేక రేపో, మాపో ప్రభుత్వం కూలిపోయే పరిస్థితిలో ఉందని అన్నారు. భారతదేశంలో క్రమశిక్షణ కలిగిన పార్టీ జనతా పార్టీ అని ప్రతి బిజెపి కార్యకర్త అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రతి పేద ప్రజలకు న్యాయం చేసే విధంగా ప్రధానమంత్రి స్వానిధి యోజన ద్వారా 68 లక్షలు పైగా ముద్ర లోన్లు, ప్రధానమంత్రికి కిసాన్ సమాన్ నిధి ద్వారా 6000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద దేశంలో నాలుగు కోట్ల పైగా ఇళ్ల నిర్మించి పేద ప్రజలకు ఇవ్వడం జరిగిందని తెలంగాణ రాష్ట్రంలో డబల్ బెడ్ రూం ల పేరు మీద ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. స్వచ్ఛ భారత్ కింద 12 కోట్ల పైగా మరుగు దొడ్లు నిర్మాణం చేయించడం జరిగిందని తెలిపారు. దేశంలో మారుమూల ప్రదేశానికి వెళ్ళిన సబ్సిడీతో కూడిన ఎరువులు విరివిగా దొరుకుతున్నాయని అన్నారు.





సైన్యానికి సంబంధించిన సదుపాయాలు సమకూర్చడంలో నాలుగు చాలా ఇబ్బందికర పరిస్థితుల నుంచి మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రక్షణ రంగానికి అత్యధిక నిధులను కేటాయించి దేశ భద్రత పట్ల మోడీ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత చిత్తశుద్ధిని మొన్న జరిగిన ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రజలు చూశారని గుర్తు చేయడం జరిగింది. 2014 అంతకుముందు భారత దేశ ఆర్థిక వ్యవస్థ 11వ స్థితిలో ఉన్న భారతదేశాన్ని నేడు ఇటీవల ప్రపంచంలో నాలుగవ ఆర్థిక వ్యవస్థగా అగ్రరాజ్యాలు సరసన చేర్చిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. అనంతరం ప్రధానమంత్రి 11 ఏళ్ల పాలనలో ఏ ఏఅభివృద్ధి కార్యక్రమాలు చేశారో ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ కార్యక్రమాన్ని ప్రారంభించి వీక్షించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ డికె. స్నిగ్ధా రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యాయుడు సురేందర్ యాదవ్, రాష్ట్ర ఒబిసి మోర్చా కోశాధికారి ఆకార రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి ఎక్బోటే, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట రాములు, అక్కల రమాదేవి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాస్, అల్లంపూర్ రాజగోపాల్ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు అనిల్, తదితరులు హాజరయ్యారు..

# ధరూరులో రక్తదాన శిబిరం

గద్వాల జూన్ 14 (విజన్ ఆంధ్ర) : ప్రపంచ "రక్తదాత దినోత్సవం" సందర్భంగా శనివారం ధరూర్ మండలంలోని రైతు వేదిక నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రక్తాన్ని ఏ వ్యక్తికి ఇవ్వడం కుదురుతుందో తెలుసుకోవాలని తెలిపారు. అలానే ఎందుకు ఇవ్వాలి, అసలు ఈ రక్తనమూనాలను ఎలా గుర్తిస్తారని, సాధారణంగా సగటు మనిషి రక్తాన్ని %ఎ%, బీ,%ఏబీ, ఓ% గ్రూపులుగా విభజించారు. ఎర్రరక్త కణాలపై ఉండే యాంటిజన్ల ఆధారంగా ఈ గ్రూపులను నిర్ణయిస్తారు. %ఎ%-యాంటిజన్ ఉంటే %ఎ%గ్రూపు, %బీ%-యాంటిజన్ ఉంటే %బీ% గ్రూపు, రెండూ ఉంటే %ఏబీ% గ్రూపు, అవేవీ లేకపోతే %ఓ% గ్రూపుగా పరిగణిస్తారని తెలిపారు. డాక్టర్ వినీమా మాట్లాడుతూ ఎర్రరక్త కణాలపై ఆర్ హెచ్ ఫ్యాక్టర్ ఉంటే పాజిటివ్‌గా, లేకపోతే నెగిటివ్‌గా భావిస్తారు. ఎర్రరక్త కణాలపై యాంటిజన్‌తో పాటు ఆర్ హెచ్ ఫ్యాక్టర్ కూడా ఉంటే అది పాజిటివ్, లేకపోతే అది నెగిటివ్ అంటారు. వరల్డ్ పాపులేషన్ రివ్యూ వెబ్ సైట్ అందించిన వివరాల ప్రకారం, మన దేశంలో ఏ పాజిటివ్ బ్లడ్ 21.8%, ఏ నెగిటివ్ బ్లడ్ 1.36%, బి పాజిటివ్ బ్లడ్ 32.1%, బి నెగిటివ్ బ్లడ్



పాజిటివ్ 32.53%, ఓ నెగిటివ్ బ్లడ్ 2% మందిలో ఉంది. ఏ బి పాజిటివ్, ఏ బి నెగెటివ్, ఓ నెగిటివ్ బ్లడ్ గ్రూపులతో పాటు మరో రెండు అత్యంత అరుదైన గ్రూపులు కూడా ఉన్నాయి. వాటిలో ఒకటి బాంబే బ్లడ్ గ్రూపు కాగా, రెండోది గోల్డెన్ బ్లడ్ గ్రూపు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్సీడీ సమన్వయ కార్యకర్త శ్యాంసుందర్, మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, బ్లడ్ సెంటర్ సిబ్బంది, పిఆర్ఓ రాకేష్, లాప్ టెక్ మిషన్ వెంకటేశ్వర రెడ్డి, ఇతర సిబ్బంది, ధరూర్ ఆర్గనైజర్ శ్రీనివాస్, రెడ్ క్రాస్ సొసైటీ మండల సెక్రటరీ ఎండి నౌషత్, ఎండి అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# ఏబివిపి కన్వీనర్ ఆదిత్య పై నక్సలైట్లు హత్య ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

అలంపూర్ జూన్ 14 (విజన్ ఆంధ్ర) : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఐజ నగర శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కన్వీనర్ ఆదిత్య పై జరిగిన హత్యయత్నంకు నిరసనగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర ఎస్ ఎఫ్ డి కో కన్వీనర్ వెంకటేష్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కన్వీనర్ ఆదిత్య హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో నక్సలైట్లు ఆయుధాలు వీడి జన స్రవంతిలో కలవాలని తెలిపి, రాజ్యాంగానికి ప్రజాస్వామ్యానికి మద్దతు తెలపాలని మాట్లాడినందుకు రక్తం మరిగిన కమ్యూనిస్టులు అతనిపై పదునైన ఆయుధాలతో హత్యకు ప్రయత్నించడం దారుణమని మాట్లాడారు. ఏబీవీపీ అనే నాలుగు అక్షరాల సిద్ధాంతం కోసం నిరంతరం విద్యార్థుల సమస్యల పట్ల, నిరుద్యోగుల సమస్యల పట్ల, సామాజిక సమస్యల పట్ల, పోరాడే విద్యార్థి పరిషత్ కార్యకర్తల పైన ఇలా దాడి చేయడం సరికాదని మాట్లాడారు. ఇప్పటికైనా మేల్కొని



సిద్దిపేట జిల్లా కన్వీనర్ ఆదిత్య పైన హత్యకు పాల్పడిన నక్సలైట్లను వెంటనే పట్టుకొని తగిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది. లేని యెడల విద్యార్థులు ఏకమై పెద్ద ఎత్తున ఉద్యమాలు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లోకేష్, నగర ఉపాధ్యక్షులు నరేష్, శ్రీహరి, వీరశేఖర్, రాఘవేంద్ర, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు వలిగొండ పట్టణంలో
# విద్యుత్ సరఫరాకు అంతరాయం

యాదాద్రి జూన్ 14 వలిగొండ (విజన్ ఆంధ్ర) నేడు వలిగొండ పట్టణ కేంద్రంలో విద్యుత్ లైన్ల క్రమబద్ధీకరణ కారణంగా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ జే. నరసింహ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ ల క్రమబద్ధీకరణలో భాగంగా ఏర్పడే విద్యుత్ అంతరాయాన్ని పట్టణ వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ అధికారులతో వినియోగదారులు సహకరించాలని కోరారు

# చైల్డ్ పోర్న్ వీడియోలు షేర్ చేసిన వారిపై కేసు



ఇచ్చోడ జూన్ 14 (విజన్ ఆంధ్ర) : చైల్డ్ పోర్న్ వీడియోలు చూసినా, సోషల్ మీడియాలో అప్లోడ్ చేసినా కఠిన చర్యలు తప్పవని ఇచ్చోడ సీఐ బండారి రాజు హెచ్చరించారు. అదిలాబాద్ జిల్లాలో చైల్డ్ పోర్న్ వీడియోలు చూసి సోషల్ మీడియాలో షేర్ చేసినందుకు ఇచ్చోడ మండల కేంద్రానికి చెందిన ఠాకూర్ సుర్యసింగ్ అనే వ్యక్తిని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామానికి చెందిన పోతగంటి రాకేష్ అనే వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఇచ్చోడ సిఐ బండారి రాజు తెలిపారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై పోక్సో కేసు కూడా నమోదు చేస్తామని చెప్పారు.

## సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి....
## బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఆదేశం...

బోధన్ ప్రతినిధి,జూన్ 14: (విజన్ ఆంధ్ర) ప్రస్తుత వర్షాకాలంలో వ్యాప్తి చెందే సీజనల్? వ్యా ధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని బోధన్ సబ్? కలెక్టర్? వికాస్? మహతో అధికారులను ఆదేశించా రు.తన కార్యాలయంలో ఈ సందర్భంగా శనివా రం తన ఛాంబర్ లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా గ్రామ పంచాయతీల పరిధిలో,పట్టణంలో ఎక్కడ కూడా నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. డెంగీ,మలేరియా,ఇతర వ్యాధులు సోకే అవకాశం ఉందని,ఈ సందర్భంగా వ్యాధులు రాకుండా ఉండేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని సబ్ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.సిజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండా లని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్ నారాయణ,ఎంపీడీవో.బాల లింగయ్య సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మద్దతుదారుల గెలుపునకు కృషి చేయాలి

ఇచ్చోడ జూన్ 14 (విజన్ ఆంధ్ర) : స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారుల గెలుపునకు అందరూ కృషి చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క సూచించారు. టిపిసిసి ఉపాధ్యక్షురాలుగా నియమితులైన ఆత్రం సుగుణక్కను శనివారం ఉట్నూరులో ఇచ్చోడ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నారాయణ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### .. ఎంఈఓ విద్యార్థి సంఘాల వినతి



స్టేషన్ ఘన్ పూర్, జూన్ 14 (విజన్ ఆంధ్ర): సీబీఎస్ఈ పర్మిషన్ లేకున్నా ఉన్నట్లు ప్రచారం చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్వి, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, జెవిస్వి, బీజేవైఎం, ఎస్టీ సెల్ విద్యార్థి సంఘాలు శుక్రవారం ఎంఇఓకి వినతిపత్రం అందించారు. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రవేట్ పాఠశాలలో 25 శాతం సీట్లు బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉచితంగా కేటాయించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 42 ప్రకారం ప్రకారం అర్బన్, రూరల్ ప్రాంతాలలో ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారమే ప్రైవేట్ ఫీజులు తీసుకోవాలనే నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని పాటించకుండా సీబీఎస్ఈ, ఐఐటి, ఎంసెట్ క్లాస్ లు చెప్తామని అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్న సీబీఎస్ఈ పర్మిషన్ లేకున్నా ఉన్నట్టు ప్రచారం చేసి విద్యార్థులను మోసం చేస్తున్న పాఠశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన పాఠశాలకు ఫైర్ సేఫ్టీ ఇతర ధ్రువీకరణ పత్రాలు లేకుండా రిటైర్డ్ డిఈఓ ఇచ్చిన అనుమతి పత్రాలు పరిశీలించి అనుమతులు పాఠశాల అనుమతి రద్దు చేయాలని కోరారు. అధిక ఫీజులు, డొనేషన్లు వసూలు చేస్తున్న పాఠశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంఈఓ కు వినతి పత్రం ఇచ్చిన వారిలో బిఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్యా యాకన్న రాథోడ్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ మహ్మద్ యూనస్, బిజేవైఎం కొలనుపాక శరత్ కుమార్, జనసేన పార్టీ అధ్యక్షుడు మునిగాల పవన్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు నూనావత్ జయపాల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో స్థానిక రిమ్స్ లో ప్రపంచ రక్తదాతల దినోత్సవం



జిల్లా కేంద్రంలో స్థానిక రిమ్స్ లో ప్రపంచ రక్త దాతల దినోత్సవం ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 14, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో గల స్థానిక రిమ్స్ ఆడిటోరియం లో మెగా రక్త దాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ముఖ్య అతిది గా విచ్చేసి ప్రారంభించారు... ముఖ్యం గా యువత యువజన సంఘాలు స్వచ్ఛంద స్వంస్థలు యువకులు నిర్వహించిన మెగా రక్త దాన శిబిరంలో 80పై చిలుకుయువకులు రక్త దానం చేసి వారి ఉదారతాను చాటుకున్నారు.యువజన సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ ని ఘనంగా సన్మానించారు. యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షులు బాలశంకర్ కృష్ణ కలెక్టర్ ఆధ్వర్యంలో అత్యధిక సార్లు 88, సార్లు అలాగే పట్టణ అధ్యక్షులు ఉరే గణేష్ 56 రక్త దానం చేసిన వీరి అందరికి ఆదర్శం గా నిలవాలని తెలిపారు. కలెక్టర్ ఆధ్వర్యంలో 80యూనిట్లు రక్త దానం చేసారు,అలాగే కలెక్టర్ రక్త దాతలకు ప్రశాంస పత్రాలు అందజేశారు,జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రక్త దాతల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. యువత ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత తో రక్త దానం చేసి ప్రాణ దాతలు కావాలని,సామాజిక సేవలో ముందుండాలని.రక్త దానం పై అపాహాగానం కల్పించాలని.అపోవా విడాలని రక్తం అందుబాటలో ఉండటానికి ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య అధికారి నరేందర్ రాథోడ్ రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్..గౌరవ అధ్యక్షులు ఠాకూర్ రాణా ప్రతాప్ సింగ్, రాంచందర్ మహాత్మే అలాగే యువజన సంఘాలు స్వచ్ఛంద సంస్థలు, పాత్రికేయులు సైతం రక్త దానం చేసి అందరి మన్ననలు పొందారు.....మహిళలు సైతం రక్త దానం చేసి అందరి ప్రశంశాలు పొందారు యువజన సంఘాల సమితి ప్రతినిధులు అబ్దుల్ అజీజ్.విజయ్ రెడ్డి, శ్రీపత్ వార్ శ్రీనివాస్, శ్రవణ్ నాయక్, శశి కళ చౌహాన్,రావుల శంకర్,సానియా, హేమావతి, ఆశీఫ్ అలీ,రాజు పటడి, రాజు మాస్కె, నిమ్మల ప్రశాంత్,వెంకట్ స్వామి,శశికాంత్,అర్బాత్ ఖాన్ సిరాజ్,నారాయణ్ సింధే పసుపుల రాజు,కళావతి బ్లడ్ బ్యాంకు అశోక్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు...

# ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి - ఆడే గజేందర్

## బితాడిత పీడిత వర్గాల నాయకుడు మైలారపు ఆడేల్లు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం - బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 14, (విజన్ ఆంధ్ర) : ఆపరేషన్ కగార్లో భాగంగా బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్కౌంటర్లో చనిపోయిన ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పొచ్చేర గ్రామానికి చెందిన మైలారపు ఆడేల్లుఏభాస్కర్ కుటుంబాన్ని బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు నిలబడి దాదాపు 33 సంవత్సరాలు అజ్ఞాతవాసం ఉంటూ దండకారణ్యంలో పేదలకు పోడు భూములు పంపిణీ, విద్య పై అవగాహన పెంచిన వ్యక్తి ఆడేల్లు అని పేర్కొన్నారు ఆయన మరణం తీవ్రంగా బాధించిందని కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని డిమాండ్ చేశారు అనంతరం వారి సోదరులకు ప్రభుత్వం నుండి ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా కృషి చేస్తానని, తన వంతుగా ఆర్థిక సహాయం అందించారు.

ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి,ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యవతి కోటేశ్వర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్%d గ్రూజూ% డైరెక్టర్ గొర్ల రాజు యాదవ్, బోథ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోతన్న ,బోథ్ మాజీ ఎంపీటీసీ మహేందర్,బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోత రెడ్డి, బోథ్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజు, సీనియర్ నాయకులు ఇట్టేడి రాజు రెడ్డి,గాజుల పోతన్న, విజయ్ భాస్కర్ రెడ్డి, చెట్లపల్లి అనీల్, మోహమ్మద్, రవి ,గడ్డల నారాయణ,అబుద్, శివకాంత్, ప్రవీణ్, శేఖర్, గుండ్ల బోజన్న, నాగేందర్ ,అన్నమయ, వంశీ రెడ్డి, ప్రవీణ్ ,రాజేశ్వర్ రెడ్డి, ఆశిష్ రెడ్డి, రాజేశ్వర్, ఆశన్న, గంగారెడ్డి, ప్రభాకర్, నారాయణ, స్వామి, నవీన్, సాగర్, ప్రవీణ్, సుభాష్, గంగన్న, డి రాజేశ్వర్, రాము, సురేష్, కమల్, తిరుపతి, భూమేష్, నడిపి గంగయ్య, ఎం ప్రభాకర్, బి రాజు, కే నగేష్, క్రాంతి, కరుణాకర్, అనిల్, ఏం అడిల్లు, పి చిన్నయ్య, రంజిత్, డి రాజు, డి వినీత్, రాజేశ్వర్, యువ నాయకులు యండి సద్దాం, మౌలానా ,గజ్జల అశోక్, సింగారి స్వామి.... తదితరులు పాల్గొన్నారు.

# బస్ పాస్ చార్జీల పెంపు ఉపసంహరించుకోవాలి




## ...,విద్యార్థి సంఘాల ఐక్యవేదిక

స్టేషన్ ఘన్ పూర్, జూన్ 13 (విజన్ ఆంధ్ర): పెంచిన బస్ పాస్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలి డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం ఆర్టీసీ కంట్రోలర్ కు వినతిపత్రం

ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలు పెంచడం వల్ల గ్రామీణ ప్రాంత పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు చదువు నిమిత్తం ఆర్టీసీ బస్సుల ద్వారా పట్టణాలకు వెళ్లి చదువును కొనసాగిస్తున్న పరిస్థితి నెలకొం పేద విద్యార్థులు విద్యకు దూరం చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. చూపించారు ఆయన అన్నారు.

ఒక్కో విద్యార్థిపై రూ. 250 నుంచి రూ. 350 వరకు పెంచడంతో విద్యార్థులకు ఇబ్బందులు పడతారని, బస్ ఛార్జీలు పెంచడం విద్యార్థులతో పాటు సామాన్యులపై అధిక భారం పడనుందని అన్నారు. పెంచిన బస్ పాస్ చార్జీలను తక్షణమే రద్దు చేయాలని లేని పక్షంలో ఆందోళన చేపడుతున్న హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్యా యాకన్న రాథోడ్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ మహ్మద్ యూనస్, బిజేవైఎం కొలనుపాక శరత్ కుమార్, జనసేన పార్టీ అధ్యక్షుడు మునిగాల పవన్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు నూనావత్ జయపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సుంకిశాలలో అంబరాన్నంటిన గ్రామదేవతల పండుగ సంబరాలు




యాదాద్రి జూన్ 14 వలిగొండ (విజన్ ఆంధ్ర) మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో కట్ట మైసమ్మ తల్లి. పోచమ్మతల్లి. ఈదమ్మతల్లి. పండుగలను శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవార్ల ఆలయానికి చేరుకొని బోనాలు ఒడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు డప్పు చప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తూ గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం పలువురు మాట్లాడుతూ గ్రామస్తులందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో చల్లగా ఉండాలని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు చెరుకు శివయ్య గౌడ్ పైళ్ల ఆనంద్ రెడ్డిమొగిలిపాక నరసింహ ఈతాప రాములు కొండల్ రెడ్డి కొమ్మగాని జంగయ్య కాటెపల్లి ఉపేందర్ మంగ జగన్ కవిడే కిష్టయ్య. వెంకట్ రెడ్డి యువకులు. మహిళలు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి చేస్తా అండగా ఉండండి

## పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి



పాలకుర్తి, జూలై14 (విజన్ ఆంధ్ర): పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు పనిచేస్తానని కార్యకర్తలు నాకు అండగా ఉండాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి కోరారు. శనివారం దేవరుప్పుల మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శంకుస్థాపన చేశారు. కొలుకొండ, అప్పిరెడ్డిపల్లి, చౌదూరు గ్రామాలలో సిఆర్ఆర్ నిధుల ద్వారా మంజూరైన రూ. 35 లక్షల రూ, సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ పనుల ప్రారంభానికి శంకుస్థాపన కార్యక్రమాలు జరిగాయి. కొలుకొండ గ్రామానికి రూ. 12 లక్షలు, అప్పిరెడ్డిపల్లి గ్రామానికి రూ. 8 లక్షలు, చౌదూరు గ్రామానికి రూ. 15 లక్షలు చొప్పున నిధులు మంజూరు అయ్యాయని యశస్విని రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం. ప్రతి ఒక్క గ్రామంలో మౌలిక వసతులు, రహదారి వ్యవస్థ, పారిశుధ్య వాతావరణం మెరుగుపడాలని మా సంకల్పం. రోడ్లు మరియు డ్రైనేజీలు వలన ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోతాయి. కొలుకొండ, అప్పిరెడ్డిపల్లి, చౌదూరు గ్రామాల ప్రజలకు తగిన రహదారి, మురుగు నీటిపారుదల వసతులు అందించేందుకు ఈ నిధులు ఉపయోగపడతాయని అన్నారు. ప్రతి రూపాయి ప్రజల అవసరాల కోసం ఖర్చవ్వాలని పనులు నాణ్యతతో, వేగంగా పూర్తవ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపేందుకు కొనసాగుతున్న నా ప్రయాణానికి మీ అందరి సహకారం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కొడకండ్ల మార్కెట్ చైర్ పర్సన్ నల్ల అండాలు, మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, మండల స్థాయి అధికారులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, పాల్గొన్నారు.

# వాటర్ ట్యాంక్ నిర్మాణ భూమి పూజ



స్టేషన్ ఘన్ పూర్, జూన్ 14 (విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా చిల్పూర్ మండలం శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానము అంగడి ఆవరణలో భక్తుల సౌకర్యార్థం చేపట్టే వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు శనివారం భూమి పూజ చేశారు. కరీంనగర్ కు చెందిన తిరుమణి కిషన్ పటేల్ – స్రవంతి, మనోజ్ పటేల్, మహేష్ పటేల్ హైదరాబాద్ కు చెందిన వంశి రెడ్డి, దేవస్థానం డైరెక్టర్ నారాయణ రెడ్డి వాటర్ ట్యాంక్ నిర్మాణానికి ఆర్థిక సహకారం అందిస్తున్నారు. అనంతరం ఆలయంలో వైభవంగా నిర్వహించిన శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి వార కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్త మండలి సభ్యులు వేముల వెంకటేశ్వర్లు, గణగోని రమేశ్ ఆలయ ఈవో లక్ష్మీ ప్రసన్న జూనియర్ అసిస్టెంట్ మోహన్, అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఆరేపల్లికి చెందిన కొండ విష్ణుమూర్తి –శోభారాణి హైదరాబాద్ కు చెందిన దేవులపల్లి వెంకటేశ్వర్లు – అనురాధలు అన్నప్రసాద వితరణ చేశారు.

# యూరియాతో నానో డీఏపి,ఇతర వాటిని లింక్ పెట్టి అమ్మితే ఆందోళనలు చేపడుతాం....

## బిజెపి మండల అధ్యక్షుడు కోల ఇంద్రకరణ్ స్పష్టం...

## రైతులకు బిజెపి అండగా ఉంటుంది...ఇంద్రకరణ్.

ఎడపల్లి,జూన్ 14 (విజన్ ఆంధ్ర) ఎడపల్లి మండలంలోని కొన్ని సొసైటీలు రైతులకు యూరియా కావాలంటే యూరియాతో పాటు 450 రూపాయల విలువైన గులకల మందు కచ్చితంగా కొనాలని,అలాగే ఒక డీఏపీ సంచి కావాలంటే 600 రూపాయలు విలువైన నానో డీఏపి తీసుకో వాల్సిందిగా బలవంతం చేయడంతో దీన్ని వ్యతి రేకిస్తూ శనివారం మండలంలోని ఠాణాకలాన్, మరియు ఎడపల్లి గ్రామంలోని బిజెపి నాయకులు సూర కిరణ్,గెంటే శ్రీనివాస్ లు సొసైటీ కార్యదర్శి తో ఈ విషయమై మాట్లాడడం జరిగిందని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు కోల ఇంద్రకరణ్ తెలిపా రు.యూరియాతో పాటు నానో డీఏపి తీసుకోవా లని వత్తిడి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా సొసైటీ కార్యదర్శి స్పందిస్తూ సప్లయర్లు కచ్చితంగా తీసుకోవాలని లింకు పెట్టారని సమా ధానం ఇచ్చారని అన్నారు,ఈ విషయాన్ని ఎంపీ అరవింద్,మరియు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ... రెడ్డి,వడ్డీ మోహన్ రెడ్డి ల దృష్టికి తీసుకెళ్లడంతో వారు జిల్లా కోపరేటివ్ ఆఫీ సర్(డిసిఓ)తో మాట్లాడగా..అలా బలవంతంగా కొనమని చెప్పే సొసైటీల మీద చర్యలు తీసుకుం టామని చెప్పడం జరిగింది అని ఇంద్రకరణ్ తెలి పారు.కావున రైతులు



మీ మీ సొసైటీలో యూరి యా డీఏపి తో పాటు అవసరం లేని లింక్ గా గులకల మందును కానీ,నానో డీఏపి తీసుకోమని చెబితే రైతులు తీసుకోకూడదు అని అయన సూచించారు. ఆలా బలవంతం చేస్తే బిజెపి ఆధ్వ ర్యంలో రైతుల తరుపున పెద్దఎత్తున ఆందోళన చేపడుతుందని,రైతులకు బిజెపి పార్టీ అండగా ఉంటుంది అని బిజెపి మండల అధ్యక్షుడు కోల ఇంద్రకరణ్ తెలిపారు.

## దొరికిన ఫోన్ బాధితులకు అప్పగించి నిజాయితీ ని చాటుకున్న ఏతోండ రాజేందర్...



బోధన్ ప్రతినిధి,జూన్ 14: (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిజామాబాద్ పార్లమెంటు తెలుగు యువత బోధన్ ఇంచార్జ్ ఏతొండ రాజేందర్ కి శనివారం మొబైల్ ఫోన్ దొరికింది. దింతో ఏతొండ రాజేందర్ తనకు దొరికిన ఫోన్ పౌచ్ లో ఉన్న ఆధార్ కార్డ్ నుంచి సమాచారం తెలుసుకొని వారి వద్దకు వెళ్లి వారి ఫోన్ ని అప్పజెప్పజెప్పి తన నిజాయితీని చాటుకున్నాడు..

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చూస్తూ ఊరుకోం

ఎంతటి వారినైనా ఉపేక్షించేదిలేదు

మతకల్లాలు సృష్టిస్తే కఠిన చ%ప్ర%ర్యలు తప్పవు

నిజాంబాద్ సి పి సాయి చైతన్య వెల్లడి



ఆర్మూర్ జూన్ 14 (విజన్ ఆంధ్ర ): 11వ తేదీ నాడు మొర్తాడ్ గ్రామానికి చెందిన రొయ్యల సురేష్ మసీద్ ఏరియా నుండి తన కార్ లో వెళుతునడగా మార్గం మధ్యలో మసీద్ దగ్గర రోడ్డు పై బైక్ నిలిపి ఉన్న మహమ్మద్ షాహాబాజ్ మరియు అబ్దుల్ మజర్ లను బైక్ తీయమని అడుగాగ వారిద్దరూ సురేష్ ని భూతు మాటలు తిట్టి అతని పై బైక్ ఎత్తివేసి, రాడ్ తో తలపై కొట్టి నారు అని అదే సమయంలో అక్కడ ఉన్న ఇంకొందర్ వ్యక్తు వారిద్దరికీ సపోర్ట్ గా వచ్చి సురేష్ ని కొట్టినారు అని అని రొయ్యల సురేష్ భార్య సౌమ్య ఇచ్చిన పిర్యాదు మేరకు మోర్తాడ్ ఎస్ఐ బి.విక్రమ్ కేసు నమోద్ చేసి విచారణ జరిపి రొయ్యల సురేష్ పై బైక్ ఎత్తివేసి రాడ్ తో కొట్టిన షాహాబాజ్ మరియు అబ్దుల్ మజర్ లను మరియు వీరిద్దరికీ సపోర్ట్ గా వచ్చి సురేష్ ను కొట్టిన మహమ్మద్ అస్లం, అబ్దుల్ మాలిక్, అబ్దుల్ అర్బస్, మహమ్మద్ ఫయస్ లను అరెస్ట్ చేసి జైల్ కి పంపివడం జరిగింది.

కావున నిజామాబాదు పోలీస్ కమీషనరెట్ పరిధిలో ఎవ్వరయిన భవిష్యత్తులో ఎలాంటి అల్లర్లకు శాంతిభద్రతలకు విఘాతం కలిగించడానికి ప్రయత్నించిన వారిపై పూర్తి స్థాయి నిఘా వ్యవస్థ, ఉంటుందని ప్రతీ ఒక్కరు తమ నడవడికను మార్చు కోవాలని, లేని యెడల వారి పై తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎవ్వరికైనా వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగి%శీ%చడం లేదా సమాజంలో ఉ ద్రిక్తతలను రేపే విధంగా వ్యవహారించిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, హెచ్చరించడం జరిగింది. పోలీస్ శాఖాపరంగా శాంతియుత వాతావారణం కొరకై నిర్విరామంగా కృషి జరుగుతుందని, ప్రజల సహకారం అత్యంత ప్రధానమైనదని తెలియజేశారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగి%శీ%చే వారి సమాచారం ఎవ్వరికైనా తెలిసిన మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలని లేదా ఈ దిగువ తెలియజేసిన ఫోన్ నెంబర్లకు తెలియజేయగలరు. సమాచారం ఇచ్చిన పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలియజేశారు.

డయల్ 100

స్పెషల్ బ్రాంచ్ నంబర్: 87126-59777 పోలీస్ కంట్రోల్ రూమ్

నెంబర్ :08462-226090

లకు సమాచారం ఇవ్వగలరు సిపి సాయి చైతన్య తెలిపారు

# కాణిపాకం శ్రీ స్వామి వారికి వెండి దీపం మరియు నైవేద్యం పాత్రలు విరాళం



కాణిపాకం, జూన్ 14 ( విజన్ ఆంధ్ర ) స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారి ఆలయమునకు వెండి దీపం మరియు నైవేద్యం పాత్రలు విరాళం సుమారు బరువు 3. కిలో 500 గ్రాములు, సుమారు విలువ 3,80,000/- రూపాయలు, దాత - చంద్రశేఖర్, వారి కుటుంబ సభ్యులు తిరుపతి వాస్తవ్యులు, వీరు దేవస్థానం కార్యనిర్వహణాధికారి కార్యాలయం నందు ఈ.వో పెంచల కిషోర్ కి అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరింటెండెంట్ కోదండపాణి, సి ఎఫ్ ఓ నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

# చేగువేరా స్ఫూర్తితో ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుదాం

**- దర్శనాల మల్లేష్ సిపిఎం జిల్లా కార్యదర్శి**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 14, (విజన్ ఆంధ్ర) : భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం పార్టీ ఆదిలాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య భవనంలో చేగువేరా 97వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ మాట్లాడారు

చేగువేరా 1928 సంవత్సరంలో జూన్ 14న అర్జెంటీనా దేశం లో రోసరియ పట్టణంలో జన్మించాడు. వీనస్ ఎయిడ్స్ యూనివర్సిటీలో మెడిసిన్ చదివిన చేగువేరా వైద్య వృత్తిని చేపట్టిన తర్వాత సమాజంలోని అసమానతలను దోపిడీ దౌర్జన్యాలను చూసి చలించిపోయాడు. మనిషిని మనిషి దోచుకునే వ్యవస్థను తరుమట్టించాలని ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న సామ్రాజ్యవాదాన్ని అంతం చేయాలని విప్లవోద్యమంలోకి అడుగు పెట్టాడు. క్యూబ విప్లవ పోరాటంలో ఫెడల్ క్యాస్ట్రో రాహుల్ క్యాస్ట్రో లతో కలిసి నాయకత్వం వహించి విప్లవాన్ని సాధించారు. స్వతంత్ర పూజలో పరిశ్రమల శాఖ మంత్రిగా జాతీయ ప్రణాళికా సంఘం అధ్యక్షునిగా ఆర్థిక శాఖ మంత్రిగా చేసిన చేగువేరాకు ఏదీ తృప్తిని ఇవ్వలేదు. ఈ పదవులు అన్నింటినీ త్యాగం చేసి బొలియా విప్లవోద్యమంలోనూ పాల్గొన్నాడు. ఆ పోరాట క్రమంలోనే అమెరికన్ సైన్యాలకు చిక్కి 1967 లో మరణించారు . చేగువేరా అంటేనే విప్లవ నిప్పుకణిక యువతరానికి ఐకాన్ . నేటీ యువత టీ షార్ట్స్ పైన ,బైక్ ల పైన ,కార్ల పైన అయన ఫోటో లు వేసుకొని స్ఫూర్తి పొందుతున్నారు . దేశంలో పెట్టుబడి దారుల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న పాలకులు కార్మికుల ,కష్టజీవుల ను ఇబ్బందులకు గురిచేస్తున్నారు . ప్రజల బాధలు పోవాలంటే చేగువేరా నమ్మిన సోషలిజం సాధించడం తప్పా మరో మార్గం లేదు అని అయన నేటి యువతరానికి పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నమొల్ల కిరణ్ ,జిల్లా కమిటీ సభ్యులు ఆర్ .మంజుల ,బొజ్జ ఆశన్న ,ఆర్ .సురేందర్ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అగ్గిమల్ల స్వామి, ఎన్ .పి .ఆర్ .డి నాయకులు అరఫా బేగం , పండుగ పొచ్చన్న తదితరులు పాల్గొన్నారు .

# బీరప్పచెరువు హై స్కూల్ నందు యోగాంధ్ర శిక్షణ కార్యక్రమం




ఐరాల, జూన్ 14 ( విజన్ ఆంధ్ర ) పూతలపట్టు నియోజకవర్గం, ఐరాల మండలం, ఈరోజు శనివారం ఐరాల పంచాయతి, బీరప్పచెరువు హై స్కూల్ నందు యోగాంధ్ర శిక్షణ కార్యక్రమంలో భాగంగా బీరప్పచెరువు పరిసరాల గ్రామ ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు యోగాంధ్ర శిక్షణ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జి మన్యం శివ, ఫీల్డ్ అసిస్టెంట్ సాయి, ఐరాల రాజేష్ రెడ్డి, సాయి, ఈశ్వర్, అంగాణవాడి సిబ్బంది, గ్రామ ప్రజలు, పిల్లలు పాల్గొనడం జరిగింది.

# భక్తులతో పోటెత్తిన కాణిపాకం

కాణిపాకం, జూన్ 14 ( విజన్ ఆంధ్ర ) స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారి దేవస్థానం స్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన భక్తులతో పోటెత్తిన కాణిపాకం, ఈరోజు సంకటహర చతుర్ధి మరియు రెండవ శనివారం కావడంతో ఆలయ మాడా విధులలో కిక్కరించిన భక్తులు రద్దీ, భక్తులకు తగిన సౌకర్యాలను పర్యవేక్షించి మరియు క్యూలైన్లు నడిపిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఆలయ అధికారులు, సిబ్బంది.



# బాధిత కుటుంబానికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం

కారేపల్లి,జూన్14(విజన్ ఆంధ్ర) సింగరేణి మండలం గుంపెళ్ళ గూడెం గ్రామానికి చెందిన తమ స్నేహితుడు బి.వీరన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో,సమాచారం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ఆ కుటుంబానికి ఆర్థిక భరోసానిస్తూ,లక్ష 15 వేల రూపాయలు సేకరించి వైరా ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేసేందుకు నిర్ణయం తీసుకున్నారు.వివరాల్లోకెళ్తే మాదారం గ్రామపంచాయతీకి చెందిన 2004 పూర్వ విద్యార్థులు తమ తోటి స్నేహితుడు మృతి చెందడంతో తమ వంతు సహకారంగా ఆ కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేయాలనుకున్నారు.బాధితుడికి చిన్నారులు ఉండటంతో పిల్లల సంరక్షణ కోసం పైకాన్ని ఇవ్వాలని నిర్ణయించుకున్నారు.ప్రతి ఒక్కరూ భేదాభిప్రాయం లేకుండా తమకు ఉన్నదాంట్లో కొంత నగదును ఏర్పాటు చేసి,లక్ష 15 వేల రూపాయలు



రెండు రోజుల్లోనే ఏర్పాటు చేసినట్లు మాదారం మాజీ సర్పంచ్ అజ్మీర్ నరేష్ నాయక్,స్నేహితులు తెలిపారు.రెండు మూడు రోజుల్లో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సమక్షంలో చెక్కును అందజేయనున్నట్లు వారు పేర్కొన్నారు .

# కోమల్ల టోల్ ప్లాజాలో రక్తదాన శిబిరం

## -25 యూనిట్ల రక్తం సేకరణ




జనగామ ప్రతినిధి, (విజన్ ఆంధ్ర):జాతీయ రక్త దాన దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లాలోని రఘునాథపల్లి మండలం కోమల్ల టోల్ ప్లాజా వద్ద టోల్ నిర్వాహకులు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. టోల్ మేనేజర్ వెంకట్ నేతృత్వంలో నిర్వహించిన ఈ శిబిరంలో 25 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని అన్నారు. రక్త దానం చేసి ఆదర్శంగా నిలవాలని కూడా ఆయన సూచించారు. అపోహలు వీడి రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని, అలాంటప్పుడే అవసరమైన రక్తం నిలువలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని తద్వారా విలువైన ప్రాణాలను కాపాడుకునే అవకాశం మన చేతుల్లోనే ఉందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా దాతలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్.హెల్.హెల్ నటరాజ్, డాక్టర్లు కరుణాకర్,దివ్య, టోల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య జోన్ చైర్మన్ గా వేద కుమార్



జనగామ ప్రతినిధి,(విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ జోన్ చైర్మన్ గా రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన కూరెల్లి వేద కుమార్ ను నియమించినట్లు మహాసభ జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ ఒక పర్యటనలో తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వేద కుమార్ కు నియామక పత్రం అందజేశారు. అనంతరం కూరెల్ల వేద కుమార్ మాట్లాడుతూ తనకు అప్పజెప్పిన బాధ్యతను తూచా తప్పకుండా పాటిస్తూ అన్ని విషయాలలో అవగాహన పెంచుకొని వైశ్య మహాసభ పేరు ప్రతిష్టలు పెంపొందే విధంగా ప్రయత్నిస్తానని, నా శాయశక్తుల శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గన్ను నరసింహులు కోశాధికారి బేజుగం బిక్షపతి రీజన్ చైర్మన్ పడకంటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన - ఏఐసీసీ సభ్యులు డాక్టర్ నరేష్ జాదవ్

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 14,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలంలోని తోషం గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్యాల కరుణాకర్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా ఏఐసీసీ సభ్యులు డాక్టర్ నరేష్ జాదవ్ మాట్లాడుతూ.... అర్హులైన ప్రతి ఒక్కరికి విడుతల వారీగా ఇందిరమ్మ ఇల్లు ప్రజా ప్రభుత్వం ఇస్తుందని అన్నారు .వారి వెంట ఇచ్చోడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణ్ రెడ్డి , మండల వైస్ ప్రెసిడెంట్ ఆరిఫ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జలీల్ కోట్నాక్ రమేష్ జలీం గ్రామస్తులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉన్నారు.



# కాణిపాకం శ్రీ స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు



కాణిపాకం, జూన్ 14 ( విజన్ ఆంధ్ర ) స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు 1, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రాజశేఖర్,
2, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.మధుసూదన్ రావు,
3, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సి.బి.ఐ డిఐజి శ్రీ మురళి రంభ, ఐపీస్ వీరు కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు, శేషవస్త్రం, చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరింటెంట్ కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, బాలాజీ నాయుడు, దేవస్థానం మాజీ చైర్మన్ మణి నాయుడు, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ' పేదోడి సొంతింటి కల సాకారం '

**ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు మేలు**

**పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు**

**ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు**

**ఇబ్రహీంపట్నం మాజీ జెడ్పీటీసీ పొట్టి ఐలయ్య**

ఇబ్రహీంపట్నం, జూన్ 14 (విజన్ ఆంధ్ర ) : పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని,
ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు మేలు చేకూరుతుందని ఇబ్రహీంపట్నం మాజీ జెడ్పీటీసీ పొట్టి ఐలయ్య అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ.....ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని, మరో వెయ్యి ఇళ్లు అదనంగా ఇచ్చేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు అంధించడం జరుగుతుందని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్య వైఖరీ కారణంగా అభివృద్ధి పూర్తిగా వెనకబడిపోయిందని, ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని వివరించారు. గత పదేళ్ళలో ఏ ఒక్కరికీ ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, సబ్సిడిపై వంటగ్యాస్ వంటి అనేక పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకునప్పటికి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతున్నట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలన్నదే కాంగ్రెస్ యొక్క లక్ష్యమని అన్నారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పేద ప్రజల కోసం అనునిత్యం శ్రమిస్తున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్ఠానాన్ని ఈ సందర్భంగా వారు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని ఆయన కోరారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలి

**కాంగ్రెస్ బలోపేతానికి అహర్నిశలు కృషి చేయాలి**

**రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**

**మంత్రిని కలిసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్**

ఇబ్రహీంపట్నం, జూన్ 14 (విజన్ ఆంధ్ర ) : కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. మంచాల మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పేరూరి ప్రసన్న కుమార్ టీపీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆయన శనివారం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను తమ యొక్క నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాల్ని అందజేసి శాలువాతో సత్కరించారు. తనకు పార్టీలో రాష్ట్ర బాధ్యతలు అప్పగించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరవేయాలని కోరారు. బీఆర్ఎస్, బీజేపీ మోసపూరిత హామీలను ప్రజలకు వివరించాలన్నారు. మోసపూరిత ఆరు గ్యారెంటీలు, 420 హామీలను ప్రజలకు వివరించాలన్నారు. పార్టీ పటిష్టత కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం అహర్నిశలు శ్రమించాలన్నారు. అనంతరం పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ.. పార్టీ తమ సేవలను గుర్తించి పీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తనపై నమ్మకంతో పార్టీ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని తెలిపారు. పీసీసీ ఆదేశాల మేరకు నడుచుకుంటానని పేర్కొన్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో ముందుకు తీసుకెళ్లేందుకు శాయ,శక్తుల కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల మాజీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ హీరోస్ కెప్టెన్‌గా మాన్యుయెల్ మోరెనో

హైదరాబాద్, జూన్ 14 (విజన్ ఆంధ్ర) : జీఎంఆర్ రగ్బీ ప్రీమియర్ లీగ్(ఆర్పీఎల్)లో బరిలో నిలిచిన హైదరాబాద్ హీరోస్ జట్టు కెప్టెన్‌గా స్పానిష్ సూపర్ స్టార్ మాన్యుయెల్ మోరెనో నియమితులైనట్లు ఆర్పీఎల్ సంస్థ ప్రతినిధులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ అతనికి తోడుగా భారత స్టార్ ఆటగాడు ప్రిన్స్ ఖత్రి, జర్మనీకి చెందిన మాక్స్ రాడిక్ వైస్ కెప్టెన్లుగా వ్యవహరించనున్నట్లు చెప్పారు. ప్రపంచంలోనే మొట్ట మొదటి ఫ్రాంచైజీ ఆధారిత అంతర్జాతీయ రగ్బీ లీగ్ అయిన ఆర్పీఎల్‌లో అంతర్జాతీయ రగ్బీ స్టార్లు దేశంలోని అత్యుత్తమ ప్రతిభావంతులతో కలిసి ఆడనున్నారని తెలిపారు. ముంబైలోని అంధేరి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఆదివారం ఈ లీగ్ ప్రారంభం అవుతోందని తెలిపారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), జూన్ 14 కల్వకుర్తి మండలంలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని మెరుగుపర్చే ఉద్దేశ్యంతో మెడికల్ కిట్లను ఉచితంగా అందించామని తెలిపారు. మాతృత్వ ఆరోగ్యానికి అవసరమైన అనేక సామాగ్రి కలిగిన ఈ కిట్లు, గర్భిణుల ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చింత ఆంజనేయులు, జంగయ్య, రవికుమార్, లక్ష్మీ ప్రసాద్, ఆశ వర్కర్లు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు. గ్రామస్థులు ఈ కార్యక్రమాన్ని ప్రశంసించారు .



# విమాన ప్రమాద మృతులకు నివాళి

**విమాన ప్రమాద ఘటన బాధాకరం...**

**- రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ సత్యరాజ్ ఉపారపు**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 14, (విజన్ ఆంధ్ర) గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ నుండి లండన్ వెళ్తున్న విమాన దుర్ఘటనలో అనేక మంది మరణించడం చాలా బాధాకరమని రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ సత్యరాజ్ ఉపారపు అన్నారు. ఈ సందర్భంగా విమాన ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మ శాంతించాలని ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలంలోని లింగాపూర్ గ్రామం లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ప్రమాద మృతులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపారపు సత్య రాజ్ మాట్లాడుతూ ప్రమాద ఘటన తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని విమాన ప్రమాదంలో ఆ రాష్ట్ర మాజీ సీ ఎం విజయ్ రూపానితో పాటు వందల మంది ప్రయాణికులు, మెడికల్ కళశాల విద్యార్థులు మృతి చెందిడం విచారకరమన్నారు. అలాగే ఈ దుర్ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని, అలాగే వారికి నాణ్యమైన వైద్యం టాటా గ్రూప్ యాజమాన్యం అందించి పూర్తిగా ఆదుకోవాలని గుజరాత్ ప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు ఆ భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని అన్నారు. అనంతరం ఆత్మకు శాంతి



చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు కార్యక్రమంలో గ్రామ యువకులు గణేష్, రాహుల్, విజయ్, సునీల్,అనిల్,రాజ్ కుమార్, పవన్ తదితరులు ఉన్నారు

# పిడుగుపాటుకు గురై రిమ్స్ లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ ను అడిగి తెలుసుకున్ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 14,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా గాది గూడ మండలానికి చెందిన వారు ... ఇటీవలే పిడుగుపాటుకు గురై రిమ్స్ లో చికిత్స పొందుతున్న బాధితులను శనివారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరామర్శించి, వారి ఆరోగ్య స్థితిగతులను వైద్యులను అడిగి తెలుసుకొని, మంచి ట్రీట్మెంట్ అందించి త్వరగా కోలుకొనేల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆన్నారు.

అనంతరం ఎమర్జెన్సీ వార్డు లోని మరుగుదొడ్లను పరిశీలించి శుభ్రత పాటించక పోవడం తో అసహనం వ్యక్తం చేశారు. రోగుల ను పరిశీలించే టైంలో వైద్యులు ఎవరెవరు ఉన్నారని ఆరా తీశారు. వైద్యులు అందుబాటులో లేకపోవడంతో వైద్యులు సమయానికి వస్తున్నారా లేదా అని అక్కడ ఉన్న సిబ్బంది ని అడగగా పొంతన లేని సమాధానాలు చెప్పడంతో కేసిట్ లను తెప్పించి ఏ వైద్యులు ఎప్పుడు వస్తున్నారో ఆరా తీసి విధులలో నిర్లక్ష్యం వహించిన వారి పై చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ ను ఆదేశించారు.



కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వ్యవసాయ పనుల్లో రైతులు నిమగ్నం...!

ముధోల్, జూన్ 14( విజన్ ఆంధ్ర) ముధోల్ నియోజకవర్గంతో పాటు వివిధ మండలాల్లో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. ఇప్పటికే రైతులు తమ పంట పొలాలను విత్తనాలు వేసేందుకు సిద్ధం చేశారు. అయితే వర్షాలు మే నెలలో ముందుగానే కురవడంతో రైతులు పంట పొలాల్లో చేపట్టే పనులకు కొంత అంతరాయం ఏర్పడింది. మళ్లీ వర్షాలు తగ్గు ముఖం పట్టడంతో రైతులు వ్యవసాయ పనుల్లో బిజీ బిజీ అయ్యారు. పంట పొలాల్లో దుక్కిలు దున్నే పనులు పూర్తి చేయడంతో పాటు చెత్తను సైతం తొలగించారు. వానాకాలంలో వేసే పంటలకు సంబంధించిన విత్తనాలను ఇప్పటికే రైతులు కొనుగోలు చేసి కూడా పెట్టుకున్నారు. అదేవిధంగా ఎరువులు సైతం కొనుగోలు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు ప్రధానంగా సోయా పంటను సాగు చేస్తున్నారు దీంతోపాటు పత్తి పంటను సైతం వేస్తున్నారు. మళ్లీ వర్షాలు కురవడం ప్రారంభం కావడంతో రైతులు తమ పంట పొలాల్లో పత్తి విత్తనాలను వేస్తున్నారు. అయితే ముధోల్ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ విజయ్ కుమార్ రైతులకు పలు సలహాలు సూచనలు



చేస్తున్నారు. రైతులు మళ్లీ వర్షాలు కురిసిన తర్వాతనే విత్తనాలు వెయ్యాలని సూచిస్తున్నారు. వర్షపాతం తక్కువగా ఉంటే విత్తనాలు సరిగ్గా మొలకెత్తక రైతుల నష్టపోవాల్సి వస్తుందని పేర్కొంటున్నారు. ఆయన రైతులు పంట పొలాల్లో విత్తనాలు వేసే పనులు చేపడుతున్నారు. ఏది ఏమైనా రైతులు పంట పొలాల్లో పనులు చేపట్టడంతో సందడి నెలకొంటుంది.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి: బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రమేశ్

ఇచ్చోడ జూన్ 14 (విజన్ ఆంధ్ర) : స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రమేశ్, బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ జంగుబాపు పిలుపునిచ్చారు. ఇచ్చోడ మండల కేంద్రంలోని బీఎస్పీ పార్టీ కార్యాలయంలో నాయకులతో శనివారం సమావేశం ఏర్పాటుచేశారు. నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పర్యటించి, పార్టీని బలోపేతం చేయాలన్నారు. నాయకులు పోశెట్టి, జంగు, సృజన్, ప్రదీప్ తదితరులున్నారు.



# మరోసారి గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రికి వెళ్లిన కేసీఆర్

హైదరాబాద్, జూన్ 14:మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రికి మరోసారి వెళ్లారు. గత కొన్నిరోజుల నుంచి జలుబు, ఇతర సమస్యలతో కేసీఆర్ బాధపడుతున్నారు. ఈ క్రమంలో వైద్య పరీక్షల నిమిత్తం శుక్రవారం ఏఐజీ ఆస్పత్రికి వెళ్లారు. ఆయనకు సాధారణ, గ్యాస్ట్రిక్ పరీక్షలు చేశామని వైద్యులు తెలిపారు. డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ కు వైద్య పరీక్షలు నిర్వహించారు.వైద్య పరీక్షలు పూర్తయిన వెంటనే నందీనగర్ నివాసానికి కేసీఆర్ వెళ్లారు. ఐదు రోజులపాటు బంజారాహిల్స్ నందీనగర్ నివాసంలోనే కేసీఆర్ ఉండనున్నారు.అయితే, శనివారం ఉదయం మరోసారి ఏఐజీ ఆస్పత్రికి వెళ్లారు. పలు వైద్య పరీక్షల నిమిత్తం ఆయన ఆస్పత్రికి వెళ్లినట్లు తెలిసింది. కాగా.. గతంలోనూ పలుమార్లు వైద్య పరీక్షల నిమిత్తం కేసీఆర్ ఏఐజీ ఆస్పత్రికి వెళ్లిన విషయం తెలిసిందే. అయితే, ప్రస్తుతం కేసీఆర్ ఆరోగ్యంగానే ఉన్నారు. కేవలం వైద్య పరీక్షల నిమిత్తం మాత్రమే ఆస్పత్రికి వెళ్లినట్లు తెలిసింది. ఇదిలాఉంటే.. కాళేశ్వరం కమిషన్ విచారణ నిమిత్తం జూన్ 11న కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరైన విషయం తెలిసిందే. ఈ విచారణలో భాగంగా సుమారు గంటపాటు ఆయన్ను కమిషన్ ప్రశ్నించింది.

# ట్యాబ్ ఆర్డర్ చేస్తే లైఫ్‌బాయ్ సోపులొచ్చాయ్




హైదరాబాద్, జూన్ 14:కాలం మారింది.అరచేతిలో ప్రపంచం.. ఏది కావాలన్నా.. ఏ వస్తువు మన దగ్గరకు రావాలన్నా.. ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేయడమే.. అలా బుక్ చేయడమే ఆలస్యం ప్రతిదీ మన దగ్గరకు వచ్చేస్తుంది.. కానీ.. ఇక్కడ ఇంకో విషయం ఉంది.. అసలా..?నకిలీనా..?తక్కువ ధరకు లభిస్తుంది అంటే..అది కొంచెం ఆలోచించాల్సిన విషయమే.. తొందరపడి బుక్ చేశామో అంతే సంగతులు.. ఫైనల్‌గా మనం మోసపోయినట్లే.. అలా.. ఆన్‌లైన్‌లో ఓ వస్తువు ఆర్డర్ పెట్టిన వ్యక్తికి చేదు అనుభవం ఎదురైంది.. ట్యాబ్ ఆర్డర్ చేస్తే.. లైఫ్‌బాయ్ సబ్బులు ఇంటికొచ్చాయి.. ఈ షాకింగ్ ఘటన హైదరాబాద్ నగరంలోని కూకట్‌పల్లిలో చోటు చేసుకుంది.. వివరాల ప్రకారం.. కూకట్‌పల్లిలో నివాసం ఉంటున్న సుబ్బారావు అనే వ్యక్తి తన భార్య కోసం ట్యాబ్‌ను అమెజాన్‌లో ఆర్డర్ పెట్టాడు. వారం రోజుల తర్వాత ఇంటికి వచ్చినటువంటి ఆర్డర్ ఓపెన్ చేయగా అందులో ట్యాబ్ కి బదులు లైఫ్ బాయ్ సబ్బులు కనిపించాయి..దీంతో కస్టమర్ ఒక్కసారిగా కంగుతిన్నాడు. తన భార్య యూట్యూబ్‌లో వీడియోస్ చేసుకుంటుందని సుబ్బారావు అనే వ్యక్తి అమెజాన్ లో ఓ ట్యాబ్ ని బుక్ చేశాడు.. ఆ tab ధర 18,000.. మూడు రోజుల తర్వాత అమెజాన్ నుంచి ఓ ఆర్డర్ వచ్చింది.. సరే, ఆర్డర్ పెట్టిన టాబ్ ఆర్డర్ వచ్చిందని సంతోషంగా రిసీవ్ చేసుకున్నాడు సుబ్బారావు.తీరా ఆర్డర్నీ ఓపెన్ చేసి చూడగా షాక్ కి గురయ్యారు..ఆర్డర్ బాక్స్‌లో నాలుగైదు లైఫ్ బాయ్ సబ్బులతోపాటు మొబైల్ ఫోన్లకు సంబంధించినటువంటి బాక్సులను ఆర్డర్ ప్యాక్‌లో పెట్టారు. ఇది చూసినటువంటి కస్టమర్స్ ఒకసారి గా షాక్‌కి గురయ్యారు.. ఈ విధంగా గతంలో కూడా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ లాంటి వాటిలో ఆర్డర్ పెట్టినటువంటి వస్తువులు స్థానంలో ఇతర వస్తువులను పెట్టి కస్టమర్లను మోసాలకు పాల్పడిన ఘటనలు చాలానే ఉన్నాయి.. దీనిపై ఫిర్యాదు చేస్తామని కస్టమర్ వెల్లడించారు.

# విజయవంతమైన మెగా లోక్ అదాలత్

## రాజీ ధోరణే సమస్యలకు పరిష్కారం - న్యాయమూర్తులు శ్రీదేవి, కావ్య

కల్వకుర్తి, (విజన్ ఆంధ్ర) జూన్ 14 : జాతీయ లోక్ అదాలత్‌ల??భాగంగా శనివారం కల్వకుర్తి కోర్టు ఆవరణలో మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ లోక్ అదాలత్‌లో సీనియర్ సివిల్ జడ్జి ఏ. శ్రీదేవి, జూనియర్ సివిల్ జడ్జి జె. కావ్య నేతృత్వంలో మొత్తం 819 కేసులు పరిష్కరించబడ్డాయి. వీటిలో రాజీ ద్వారా 723 కేసులు పరిష్కారం పొందగా, దాదాపు రూ. 2,63,490 విలువైన వివాదాలు ముగిసినట్టు న్యాయస్థాన వర్గాలు వెల్లడించాయి.

ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ, రాజీ ధోరణిలో కేసుల పరిష్కారం వల్ల న్యాయ సేవలు వేగంగా అందుతాయనీ, కేసు వ్యయం, సమయం బాగా ఆదా అవుతుందనీ, ముఖ్యంగా కక్షిదారులకు మనశ్శాంతి లభించేదన్నారు. న్యాయస్థానాలపై విశ్వాసం పెంపొందించేందుకు లోక్ అదాలత్‌లు కీలకంగా మారుతున్నాయని వారు అభిప్రాయపడ్డారు.



ఈ కార్యక్రమంలో కల్వకుర్తి, వెల్దండ, వంగూరు, చారగొండ, ఊరుకొండపేట మండలాలకు చెందిన సీఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, సూపరింటెండెంట్లు ఆనంద్, సత్యం, కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, లోక్ అదాలత్ ఇన్‌చార్జ్ కేశవ్, న్యాయవాదులు, కక్షిదారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేటి నుండి పెద్దమ్మతల్లి ఆలయ వార్షికోత్సవాలు

కారేపల్లి జూన్ 14(విజన్ ఆంధ్ర) మండల కేంద్రమైన కారేపల్లిలో గల శ్రీ పెద్దమ్మ తల్లి 8వార్షికోత్సవ కార్యక్రమాలు జూన్ 15 నుంచి 18వ తారీకువరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు తురక నారాయణ మాట్లాడుతూ వార్షికోత్సవాల సందర్భంగా ప్రత్యేక హోమాలు పూజలు అన్న ప్రసాదాలు ఊరేగింపు బోనాలు ఉంటాయని తెలిపారు.అదేవిధంగా భక్తులు తమ వంతు సహకారంతో అమ్మవారి పూజా కార్యక్రమంలో భాగస్వాములు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు.వార్షికోత్సవంలో భాగంగా జూన్ 15వ తేదీన దేవాలయంలో మామిడి తోరణాల అలంకరణ,16వ తేదీనవిఘ్నేశ్వరపూజ,పుణ్యాహవాచనం, రక్షాబంధనం,అభిషేకం,కుంకుమ పూజ, అమ్మవారికి ప్రత్యేక అలంకరణ,హోమం,గణపతి, దుర్గమ్మతల్లి నవగ్రామ హోమం తోపాటు మధ్యాహ్నంమహా అన్నదానం ఉంటుందన్నారు. అదేవిధంగా 17వ తేదీన గ్రామ సేవ ఊరేగింపు,



18వ తేదీనగ్రామ భక్తులు,మహిళలచే బోనాలు సమర్పించడంతో వార్షికోత్సవ వేడుకలు ముగుస్తాయన్నారు.ఈ కార్యక్రమాలకు భక్తులు సకుటుంబ సపరివారంగా విచ్చేసి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నారు.

# రాజీ పడితే కేసులు సులువుగా పరిష్కారం

## - దశరథరామయ్య న్యాయమూర్తి

చేవెళ్ల జూన్ 14 (విజన్ ఆంధ్ర) : లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి సులువైన మార్గమని చేవెళ్ల సీనియర్ సివిల్ న్యాయమూర్తి దశరథరామయ్య పేర్కొన్నారు. శనివారం చేవెళ్ల కోర్టు ఆవరణంలో నిర్వహించిన లోక్ అదాలత్ లో వారం రోజులుగా పరిష్కరించిన కేసుల వివరాలను సీనియర్ న్యాయమూర్తి శ్యామ్ కుమార్ లతో కలిసి ఆయన వివరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... మొత్తం 1,271 కేసులను పరిష్కరించి రూ. 16,62,690 జరిమాన విధించనట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించిన 766 కేసులను పరిష్కరించి రూ.13,73,000, క్రిమినల్ కేసులకు సంబంధించిన 184 కేసులకు రూ. 2,87,550 జరిమాన చెల్లించినట్లు పేర్కొన్నారు. విలువైన కోర్టు సమయం వృథా కాకుండా ఇరు వర్గాల వారు రాజీపడడంతో సులువుగా కేసులు పరిష్కారం అవుతాయని వెల్లడించారు. క్షణికావేశంలో చేసిన తప్పులను




తిరిగి పునరావృతం కాకుండా చూడాలని సూచించారు. కేసుల విషయంలో కోర్టులు, పోలీస్ స్టేషన్ ల చుట్టూ తిరుగుతూ విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి న్యాయమూర్తి లక్ష్మణ్, సీఐ భూపాల్ శ్రీధర్, ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కృష్ణగౌడ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబాలకు నష్టపరిహారంతో పాటు ఇల్లు మంజూరు చేస్తాం

### → ఎంపీ గోడం నగేష్



గాదిగూడ, జూన్ 14(విజన్ ఆంధ్ర): గత మూడు రోజుల క్రితం వ్యవసాయ పనులు చేస్తూ పిడుగుపాటు గురై మృతి చెందిన కుటుంబాలను శనివారం అదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ పరామర్శించారు. సంఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు వెళ్లి వారి ఆర్థిక స్థితిగతులను తెలుసుకున్నారు. పిడుగుపాటుకు గాయపడిన చిన్నారులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆదివాసి సాంప్రదాయ ప్రకారం మృతులకు నివాళు లర్పించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ వర్షాకాలం వ్యవసాయ పనులు చేసే క్రమంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. పిడుగుపాటు గురై మృతి చెందిన వారికి నష్టపరిహారం చెల్లించడంతోపాటు ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు. ఒకే కుటుంబంలో నలుగురు చనిపోవడం బాధాకరమన్నారు. ఈ సమయంలో బాధిత కుటుంబానికి గ్రామస్తులకు అండగా ఉండాలని సూచించారు. గ్రామ సమస్యలను పరిష్కరించడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటానన్నారు. ముఖ్యంగా రోడ్డు, తాగునీటి మౌలిక సదుపాయాలు కల్పినకు కృషి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఆయన వెంట భాజపా రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ తాటిపల్లి రాజు, చంద్రకాంత్, మోతే రాజన్న, గ్రామ పట్టెల్ సిడం జంగు, గాదిగూడ మాజీ జడ్పీటిసి సోము, మాజీ ఎంపీటీసీలు సిడం లక్ష్మీ నాగోరావ్, సిడం నాగోరావ్, మండల అధ్యక్షులు శివాజీ, మాజీ సర్పంచులు కోడప జాకూ, డిగాంబార్, భీము, చంద్రహరి, యాదోరావ్, అడ పాందు, రాజు, లింగు, బీజేపీ నాయకులు తదితరులున్నారు.

# టీయూడబ్ల్యూజే ఐజేయు మండల అధ్యక్షులుగా కృష్ణయ్య



కందనూలు,(తెలకపల్లి) జూన్ 14 (విజన్ ఆంధ్ర) టీయూడబ్ల్యూజే ఐజేయు మండల అధ్యక్షునిగా చింత కృష్ణయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లాకమిటీ సభ్యులు కొండకింది మాధవరెడ్డి తాలూకా అధ్యక్షులు యాదగిరి తెలిపారు శనివారం మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే మండల కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా తెలకపల్లి మండల కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా చింత కృష్ణయ్య, ఉపాధ్యక్షులుగా రెడ్డపాకుల మల్లేష్ బాబు, కోట్ల శ్రీనివాసులు, పర్వాది వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా భోగరాజు శివ, కోశాధికారిగా భాషమోని రమేష్, సహాయ కార్యదర్శులుగా మూలం సాంబశివుడు, మాదంశెట్టి రాఘవేందర్, కార్యవర్గ సభ్యులుగా దెండి భరత్ కుమార్, రెడ్డపాకుల రమేష్, పరమేష్, ఎల్ల స్వామి, కృష్ణయ్య, గౌరవ అధ్యక్షులుగా జిలకర శంకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 8195 కేసులు పరిష్కరించబడ్డాయి

### లోక్ అదాలత్ న్యాయ సేవా సంస్థ చైర్మన్ , జిల్లా న్యాయమూర్తి ఎన్. ప్రేమలత



గద్వాల జూన్ 14(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన రెండవ జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 8195 కేసులు పరిష్కరించబడ్డాయి అని లోక్ అదాలత్ న్యాయ సేవా సంస్థ చైర్మన్ %ఢ% జిల్లా న్యాయమూర్తి ఎన్. ప్రేమలత ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా ఇరువర్గాల వారు రాజీ మార్గంలో కేసును పరిష్కరించుకోవడం వల్ల ప్రశాంతంగా ఉండటానికి ఇది మంచి అవకాశం అని అన్నారు. ఇందులో సివిల్ కేసులు 17, క్రిమినల్ కేసులు 8164, బ్యాంక్ ప్రీ లిటిగేషన్ కేసులు 4, మోటార్ వాహన ప్రమాద కేసులు 2, సైబర్ కేసులు 10 పరిష్కరించామని అన్నారు. కేసుల నుండి కక్షి దారుల నుండి మొత్తం రూ.63,69,410 వసూలు చేశారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు జడ్జి ఎస్. రవికుమార్, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ వి.శ్రీనివాస్, అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ టి.లక్ష్మి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ పూజిత, ఎ.పి.పి.సంజన, సైబర్ క్రైమ్ సిఐ రాజు, న్యాయవాదులు, ఎస్సైలు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిఎం ఆర్ఎఫ్. చెక్కును అందజేసిన ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ జూన్ 14(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల పరిధిలోని పెద్ద పోతులపాడు గ్రామానికి చెందిన తిప్పమ్మ కి సీఎంఆర్ఎఫ్ ద్వారా 22,500/- రూపాయల చెక్కును ఎమ్మెల్యే విజయుడు చేతులు మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మకు ప్రేమతో...

- అమ్మ గౌరవాన్ని పెంచుతూ మొక్కలు నాటిన బిజెపి నేతలు
- అమ్మకు జ్ఞాపకంగా ప్రతి ఒక్కరు మొక్కను నాటాలి
- చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం




చేవెళ్ల,జూన్ 14 (విజన్ ఆంధ్ర): చెట్లు నాటడం భవిష్యత్తుకు ఎంతో ముఖ్యమని భారతీయ జనతా పార్టీ నాయకులు చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కే ఎస్ రత్నం అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా "ఏక్ పేడ్ మా కే నామ్" తల్లి పేరు నా ఒక చెట్టు నాటే కార్యక్రమంలో భాగంగా బిజెపి నాయకులు మొక్కలు నాటారు. చేవెళ్ల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మున్నూరు శ్రీకాంత్ మండల పరిధిలోని కమ్మెట ఎక్స్ రోడ్డు ఎన్కేపల్లి లో మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, దిశా కమిటీ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ జిల్లా కార్యదర్శి గుండన్నగారి వెంకట్ రెడ్డి, యువ నాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మోడీ సూచన మేరకు "ఏక్ పేడ్ మా కే నామ్" అనే గొప్ప నినాదంతో మొక్కలు నాటుతున్నామని అన్నారు. అమ్మకు జ్ఞాపకంగా, గౌరవానికి గుర్తుగా ప్రతి ఒక వ్యక్తి మొక్కలు నాటి అమ్మ గౌరవాన్ని పెంచాలని, నాటిన మొక్కను పెంచి పెద్ద చేసే వరకు కాపాడి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు అవ్వాలని, అమ్మ ప్రేరణను స్ఫూర్తిగా తీసుకొని మొక్కలు నాటే కార్యక్రమంలో ముందుకెళ్లాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలను దృష్టిలో ఉంచుకొని పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. అడవులు తగ్గిపోవడం, పచ్చదనం కోల్పోతున్న తరుణంలో భవిష్యత్తు కోసం పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి దాని రక్షించే బాధ్యతలను తీసుకొని పర్యావరణ పరిరక్షణలో భాగం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బొబ్బిలి కుమార్ గౌడ్, బర్ల కృష్ణ యాదవ్, వందిప్ప శ్రీనివాస్, తాటికొండ కరుణాకర్ గౌడ్, కాసుల నాగరాజు గౌడ్, సారా శివకుమార్ జి, ఉమాశంకర్ రెడ్డి, సంపత్, సందీప్ గౌడ్, ధనుష్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మణికంఠ, కుమార్ యాదవ్, దాసరికుమార్, మన్మోహన్, నవీన్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, బేగరి రాజు, వెంకటేష్, అంజనేయులు, ప్రవీణ్, గణేష్, జితేందర్, నరేష్, మహేందర్ గౌడ్, ప్రకాష్, శివకుమార్, ప్రశాంత్, నరేందర్ రెడ్డి, మనీష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి...

## -బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ



గాదిగూడ, జూన్ 13(విజన్ ఆంధ్ర): నిర్దిష్ట గడువులోపు భూ సమస్యలను పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి నూతన చట్టం ప్రవేశపెట్టిందని ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ అన్నారు. శుక్రవారం గాదిగూడ మండలంలోని ఝరి కునిఖసా గ్రామంల్లో ఏర్పాటు చేసిన రైతుల సదస్సులో హాజరై భూ రికార్డులను పరిశీలించి భూభారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ధరణి చట్టం వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వం సమగ్రహ అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టం తెచ్చిందని తెలిపారు. ఈ నూతన ఆర్ ఓ ఆర్ చట్టం ద్వారా రైతులు భూ రికార్డులను సవరణ చేసుకునే అవకాశం కల్పించాలని సూచించారు. భూమి విస్తీర్ణంలో మార్పులు, రికార్డులో నమోదు కాని విస్తీర్ణాన్ని నమోదు చేయడం వంటి వాటిని తహసిల్దార్ ఆర్డీవో కలెక్టర్ స్థాయిలలో పరిశీలన జరిపి చేసేందుకు ప్రభుత్వం భూపాల్ కి చట్టం ద్వారా అధికారులు కల్పించిందని తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ చావాన్ విలాస్, జాదవ్ రమేష్ డిప్టీ తాసిల్దార్, సేద్మాకి తిరుపతి, ఆర్ ఐ ప్రభావతి, సీనియర్ అసిస్టెంట్ అనసూయ, జూనియర్ అసిస్టెంట్ లు సంతోష్, సరోజన, గాదిగూడ మండల మాజీ జెడ్పిటిసి మెస్రం గంగుబాయి సోము, మాజీ సర్పంచ్ కోడప మొతుబాయి జాకు, రెవెన్యూ అధికారులు, పెద రైతులు పాల్గొన్నారు.

# పోచమ్మ బోనాల పండుగ వేడుకకు హాజరైన చల్మెడ

వేములవాడ జూన్ 13 (విజన్ ఆంధ్ర) చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో శుక్రవారం పోచమ్మ తల్లికి ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. ఈ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, నాయకులు చిలుక పెంటయ్య, బైరగోని రమేష్, రమేష్ రావు, దుమ్ము ఆనందం, ఇస్మాయిల్, పోత రాజు తిరుపతి, నగేష్, రాజిరెడ్డి, ఏనుగుల శ్రీనివాస్, అజయ్, పెరుక సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.



# 500 గ్రాములు గంజాయి పట్టివేత..

## ఐదుగురు నిందితులు అరెస్టు డిమాండ్..




సూర్యాపేట జూన్ 14:(విజన్ ఆంధ్ర) ఐదుగురు వ్యక్తుల నుంచి 500 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపిన సంఘటన సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలంలో జరిగింది. డిఎస్పి వి. ప్రసన్నకుమార్ విలేకరుల సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం...శనివారం ఉదయం 9 గంటల సమయంలో అనంతారం క్రాస్ రోడ్డు వద్ద పెన్ పహాడ్ ఎస్ఐ గోపికృష్ణ తన పోలీసు సిబ్బందితో వాహనాలను తనిఖీ చేస్తుండగా ఐదు బైకులపై ఐదుగురు వ్యక్తులు అతివేగంగా అనుమానాస్పదంగా దురాజ్ పల్లి వైపు వెళ్తున్నారు. ఎస్సై గోపికృష్ణ తన పోలీస్ సిబ్బందితో వారిని వెంటాడి చాలా చాకచక్యంతో వారిని పట్టుకున్నారు. దొరికినవారు పెన్ పహాడ్ మండలం మాచారం గ్రామంకు చెందిన బొమ్మకంటి గోపి, పేరం శ్రీకాంత్, పేరం శివ, పెన్ పహాడ్ కు చెందిన ఇంద్రవెల్లి జీవన్ కుమార్, నారాయణ గూడెం గ్రామానికి చెందిన పర్వనబోయిన రమేష్ లు ఉన్నారు. ప్రతి వ్యక్తి దగ్గర 100 గ్రాముల గంజాయి లభించింది. వెంటనే వారిని అరెస్ట్ చేసి 500 గ్రాముల గంజాయిని 5 బైకులు, 3 సెల్ ఫోన్లు స్వాధీన పరుచుకొని విచారించారు. బొమ్మ కంటి గోపి, పేరం శ్రీకాంత్ లు గత కొన్ని నెలల క్రితం ఒరిస్సాకు వెళ్లగా ఆ ఒరిస్సా సరిహద్దుల్లో గుర్తుతెలియని వ్యక్తులు గంజాయి అమ్ముతుండగా కొనుగోలు చేసుకుని దాచుకున్నట్లు వారు తెలిపినట్లు వారన్నారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు ఆయన తెలిపారు. పెన్ పహాడ్ ఎస్ఐ గోపి కృష్ణను పోలీసు సిబ్బందిని డిఎస్పి ప్రసన్న కుమార్ అభినందించాడు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సిఐ జి రాజశేఖర్, ఎస్సై గోపికృష్ణ, పోలీస్ కానిస్టేబుల్స్ ప్రవీణ్, మహేష్, వంశీ, సైదులు, రమేష్, లింగరాజు పాల్గొన్నారు.

# బిజెపి ఎడపల్లి మండల కార్యవర్గ సమావేశం

## స్థానిక సంస్థల ఎన్నికలకు శక్తి కేంద్ర ఇంచార్జ్ ల నియామకం....బిజెపి మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్




ఎడపల్లి జూన్ 14 (విజన్ ఆంధ్ర) : భారతీయ జనతా పార్టీ ఎడపల్లి మండల కార్య వర్గ సమావేశం రాణాకలాన్ గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు కోలా ఇంద్రకరణ్ ఆధ్వర్యంలో మండల ఇంచార్జి పిల్లి శ్రీకాంత్ నిర్వహించారు. ముందుగా సమావేశం ప్రారంభంలో నిన్న అహ్మదా బాద్ లో జరిగిన విమాన ప్రమాదంలో మరణించి న వారందరికీ రెండు నిమిషాలు మౌనం పాటించా రు. అనంతరం ఎడపల్లి మండలంలోని 11 ఎంపీటీ సీ స్థానాలకు గాను 11 మంది శక్తి కేంద్ర ఇంచార్జ్ ల ను నియమించడం జరిగింది. అట్లాగే ఎడపల్లి మండల సోషల్ మీడియా కన్వీనర్ గా ప్రేమ్ కు మార్ ను నియమించడం జరిగింది అని మండల అధ్యక్షుడు కోల ఇంద్రకరణ్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో అసెంబ్లీ కన్వీనర్ కూరెళ్ళ శ్రీధర్, మండల కార్యవర్గ సభ్యులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బహుజనులను రేసింగ్ ఇసుక కాంట్రాక్టర్లు మోసం చేస్తే ఊరుకోం

## బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు తడికల శివకుమార్

## -ఇసుక స్టాక్ పాయింట్ కోసం సాగుభూమి తీసుకొని రాజకీయ పెద్దల పేర్లు చెప్పి బెదిరిస్తున్న వైనం

వెంకటాపుర (నూగూరు) జూన్ 14 (విజన్ ఆంధ్ర) ములుగు జిల్లా, వెంకటాపురం, వాజేడు మండలాలలో గల బహుజన బిడ్డలను ఇక్కడ ఇసుక వ్యాపారం నిర్వహిస్తున్న రేసింగ్ కాంట్రాక్టర్లు మోసం చేస్తే ఊరుకోమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తడికల శివకుమార్ అన్నారు.

శనివారం వెంకటాపురం మండల పరిధిలో గల ఆలుబాక గ్రామంలో గల రామన్నగూడెం ఇసుక సొసైటీని హస్తగతం చేసుకొని వ్యాపారం నడిపిస్తూ ఆలుబాక గ్రామ నివాసి అయిన బొల్లె సతీష్ కు జరిగిన అన్యాయంపై బహుజన్ సమాజ్ పార్టీ వెంకటాపురం మండల కమిటీతో కలిసి సతీష్ సాగుభూమి వద్దకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కొరకై నిర్వహించే గిరిజన సొసైటీ ద్వారా ఇసుక వ్యాపారం ఆధిపత్య కులాల చేతికి ఎలా వెళ్ళిందని, ఈ ప్రాంతంలో వారికి హక్కులు ఎవరు ఇచ్చారని ప్రశ్నిస్తూ ఎద్దేవ చేశారు. రామచంద్ర పురం గ్రామానికి చెందిన చెరుకూరి జగదీష్



అను వ్యక్తి బహుజన బిడ్డ అయిన బొల్లె సతీష్ వద్దగల ఎకరం భూమిని ఇసుక స్టాక్ పాయింట్ కొరకు తీసుకొని సంబంధిత భూమి పత్రాలు తీసుకొని ఆ భూమిలో ఇసుకతో నింపిన అనంతరం సదరు ఆసామి డబ్బులు అడుగుతే ఎదురు తిరగటం సరికాదన్నారు. సతీష్ కు గల భూమి మూడు సంవత్సరాల వరకు సాగుకు పనికి రాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒప్పందం ప్రకారం తనకు రావలసిన డబ్బులు అడిగితే అధికార పార్టీలో గల పెద్దల పేర్లు చెబుతూ నువ్వు ఏమి చేసుకుంటావో చేసుకోమనటం ఆధిపత్య అధికార మదంతో కూడిన చర్యగా ఆయన పరిగణించారు. వెంటనే సతీష్ పొలంలో పోసిన ఇసుకను ఖాళీ చేసి ఆ భూమిని ఆసామికి అప్పగించాలని అన్నారు. ఒప్పందం ప్రకారం తనకు రావలసిన డబ్బులు అడిగితే తెలంగాణ మంత్రి ఆయన సీతక్క, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, సీతక్క కుమారుడు ధనసరి సూర్య పేరును వాడుతూ బహుజనులను మోసం చేయడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ ప్రభుత్వ పెద్దలే ఇటువంటి చర్యలకు కారకులైతే బహుజన్ సమాజ్ పార్టీ చూస్తూ ఊరుకోదని, కచ్చితంగా బాధితుల తరపున ప్రజలను ఏకం చేసి పోరాటం హెచ్చరించారు. అనంతరం తన పార్టీ కార్యకర్తలతో కలిసి జరిగిన అన్యాయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులు కుమ్మరి రాంబాబు, వెంకటాపురం మండల అధ్యక్షులు సొల్లేటి గణేష్ చారి, భద్రాచలం నియోజకవర్గం సోషల్ మీడియా ప్రతినిధి జనగం కేశవరావు, వెంకటాపురం మండల ఉపాధ్యక్షులు కుమ్మరి చంద్ర ప్రసాద్, కార్యవర్గ సభ్యులు నేత్రానందు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి



ముధోల్ 14 జూన్( విజన్ ఆంధ్ర) హైదరాబాదులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిను ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ముధోల్ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని దీని కొరకు అవసరమైన స్థలం అందుబాటులో ఉన్నదని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా ఇప్పటికే మంజూరైన అర్లీ బ్రిడ్జి ను రీ శాంక్షన్ (కొత్త ఎస్టిమేట్స్) తో అనుమతి ఇవ్వాలని కోరారు. దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి క్షేత్రంలో ఇదివరకే మంజూరైన 42 కోట్ల రూపాయల పనులను మాస్టర్ ప్లాన్ ప్రకారం ప్రారంభించాలని విన్నవించారు. 2023 వర్షాకాలంలో భారీ వర్షాల వల్ల నష్టం జరిగిన చెరువులకు సంబంధిత అధికారులు వాటి మరమ్మతులకు ఎస్టిమేట్ చేసి పంపడం జరిగింది. వాటికి నిధులు మంజూరు చేసి రైతులకు సహాయపడాలని అన్నారు. ముధోల్ నియోజకవర్గం అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు.

## రెడ్ క్రాస్ సొసైటీకి అవార్డు అందజేసిన గవర్నర్



బోధన్ ప్రతినిధి,జూన్ 14:(విజన్ ఆంధ్ర) నిజామాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీకి ఐఎస్ఓ సర్టిఫికెట్ ను రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ అంద జేశారు.రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సేవలు, రక్తదాన శిబిరాలు తలసేమియా అవగాహన సదస్సులు ప్రామాణికంగా నిర్వహిస్తున్నందుకు వరుసగా మూడోసారి ఐఎస్ఓ సర్టిఫికెట్ అందజేశారు.అలాగే 67 సార్లు రక్తదానం చేసిన గాదేవార్ గంగాధర్ కు కూడా అవార్డు అందజేశారు.

# అకాల మరణం పొందిన చిరకాల స్నేహితుని కుటుంబానికి అండగా మేమున్నాము

### ....ముందు కువచ్చిన విద్యార్థి మిత్రులు....స్నేహితుని కుటుం బానికి రూ:20500 ల ఆర్థిక సహాయం అందజేత

ఎడపల్లి,జూన్ 14: (విజన్ ఆంధ్ర) అకాల మరణం పొందిన చిరకాల స్నేహితుని కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకువచ్చరు విద్యార్థి మిత్రులు.నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామానికి చెందిన గద్ద సంజీవ్ ఇటీవల అకాల మరణం చెందారు.విషయం తెలుసుకున్న 1998-99, పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించి 20500 రూపాయలు నగదును మరియు నిత్యవసర వస్తువులను శనివారం కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడుతూ ఈ లోకంలో స్నేహానికి మించిన బంధం మరొకటిలేదని అంద రితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలలో పాలు పంచుకునే ఆప్త మిత్రుడు దూరమవ్వడం చాలా బాధాకరమని అన్నారు.భౌతికంగా మా మధ్య లేకపోయినా అతని భావాలు మాపై చూపించిన ఆధారాభిమానాలు ఏనాటికి చెరగని స్మృతులుగా మా మధ్య మెదలాడుతూనే ఉంటాయని జ్ఞాపకా లను నెమరు వేసుకున్నారు.తన కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో అస్లాం ఖాన్, శ్రవణ్ కుమార్, జక్కం రాజ్ కుమార్, పుప్పాల శ్రీనివాస్,వెలుమల మురళి, ఒరుసు భాస్కర్,ఎం.రాజు,కుల



పెద్దలు ఎంబ లక్ష్మణ్ ,గద్ద సాయిలు,ఎంబ రాజేశ్వర్,ఎంబ గంగాధర్,సాదా సంజీవ్,గద్ద పెంటయ్య తదితరులు ఉన్నారు.

# సీఎంఆర్ చెక్కుల పంపిణీ

భీంగల్, జూన్ 14 భీంగల్ మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో సీఎంఆర్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ నాయకత్వంలో మొత్తం 20 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎంఆర్ చెక్కులు స్వీకరిస్తూ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు



ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జేజే నరసయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పర్స అనంతరావు, వీడీసీ చైర్మన్ నీలం రవి, బైండ్ల మహేష్, సీనియర్ నాయకులు షాదుల్లా, దావూద్, అంజుమ్, తోట సతీష్, వాక మహేష్, నల్లూరి శ్రీనివాస్, రెహమాన్, సాయిబాబా, విక్రమ్, రాము, పత్రి రాజేందర్, మొండి దినేష్ తదితులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావల పై అవగాహన సదస్సు

భీమ్ గల్, జూన్ 14 : భీంగల్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో శనివారం పోలీసు వారి ఆధ్వర్యంలో మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భీంగల్ ఎస్సై మహేష్ మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ సేవించడం, కల్తీకల్లు, త్రాగటం వలన వచ్చే అనారోగ్య సమస్యలు దుష్పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. గంజాయి వాడకం వల్ల వచ్చే కొన్ని దుష్ప్రభావాలు మానసిక స్థితి దెబ్బతినడం, మతిస్థిమితం కోలి పోవడం, చదువుపై ఆసక్తి తగ్గిపోవడం, కుటుంబ సంబంధాలు చెడిపోవడం, నేర కార్యకలాపాల్లో




జారిపోవడం, వంటి దుష్ప్రభావాలు జరుగుతాయన్నారు. ఎవరైనా కల్తీ కళ్ళు అమ్మిన, గంజాయి అమ్మిన, కొనుగోలు చేసిన వెంటనే 1908 నెంబర్ కి డయల్ చేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. యువత మత్తు పదార్థాల జోలికి వెళ్ళి జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపినరు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అజయ్ పవర్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# నవీపేట మండలంలో బిజెపిలోకి భారీ చేరికలు

నవీపేట్/బోధన్,జూన్ 14: (విజన్ ఆంధ్ర) నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సమక్షం లో మరియు బోధన్ నియోజకవర్గ నాయకులు మెడపాటి ప్రకాష్ రెడ్డి,వడ్డీ మోహన్ రెడ్డిల ఆధ్వ ర్యంలో బోధన్ నియోజకవర్గం నవీపేట్ మండల అధ్యక్షులు ద్యాగ సరిన్ అధ్యక్షతన కొస్లీ (ఫకీరాబాద్),గ్రామానికి చెందిన సందీప్ అతని అనుచరులు సుమారుగా 25 మంది మరియు నవీపేట్ గ్రామానికి చెందిన ప్రవీణ్ రాజ్ అతని అనుచరులు శనివారం బిజెపిలో చేరారు.వారంద రికీ ఎంపీ కండువాయేసి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ అధిక స్థానాలు కైవసం చేసుకుని ఒక బలమైన శక్తిగా ఎదుగుతుందని నాయకులు అందరు కూడా స్థానిక సంస్థలకు ఎన్నికలకు సిద్ధం కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భారతీ య జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మంత్రి రాజేందర్ గౌడ్,నీరడి భూషణ్,మండల ఉపాధ్యక్షులు పండ్ల శ్రీనివాస్,గంగాధర్,అజయ్, అలాగే సీనియర్ నాయకులు బందెల ఆనంద్ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శ్రీకాంత్, మండలాధ్యక్షుడు బీజేవైఎం బండ రాజశేఖర్, గుంజల నాగభూషణం,సొసైటీ డైరెక్టర్ బాల గంగాధర్,భాను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

